నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం 30-5-2024 పేజీలు 5
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

# కమనీయం అప్పన్న కల్యాణం



**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** సింహాచలంలోని శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి నిత్య కల్యాణం బుధవారం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# మైనర్లు వాహనాలు నడిపితే రూ.25 వేలు జరిమానా

**- మద్యం సేవించి వాహనాన్ని నడిపితే 6 నెలల జైలు,10వేలు అపరాధం**
**- వచ్చే నెల 1 నుంచి అమల్లోకి కొత్త మోటారు వాహన చట్టం**
**జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక**



**శ్రీకాకుళం, మే 29, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులూ జాగ్రత్త. మైనర్లయిన పిల్లలకు వాహనాలను ఇస్తే కొత్త నిబంధనలు మేరకు జైలు శిక్ష తప్పదు.జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుంది. రహదారి,ట్రాఫిక్ నియమ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సవరించిన కొత్త చట్టం జూన్ ఒకటో తేది నుంచి అమల్లోకి రానుందని జిల్లా ఎస్పీ శ్రీమతి జి.ఆర్.రాధిక తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. రోడ్డు నియమని బంధనలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, జిల్లాలో ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలని, లేకుంటే భారీజరిమానా లను ఎదుర్కోవాల్సి వస్తుందని ఎస్పీ గారు హెచ్చరించారు. ప్రాణం చాలా విలువైందని, కొద్దిపాటి నిర్లక్ష్యం వహించినా కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగుల్చుతుందన్నారు. పోలీసుల కోసం కాకుండా మీ కోసం మీ ప్రాణాలను కాపాడుకోవడం కోసం హెల్మెట్లు, సీటు బెల్ట్ వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకున్నాకే వాహనాలను నడపాలన్నారు. మైనర్లకు వాహనాలను ఇస్తే మిగతా 2లో

# కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

**విశాఖలో 140 సున్నిత ప్రాంతాలు**

**- కేంద్ర ఎన్నికల సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్‌కు వివరించిన జిల్లా కలెక్టర్ మల్లికార్జున**



**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. నిర్ణీత సమయంలోగా ఫలితాలను వెల్లడించేందుకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రణాళికాయుత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు ఎన్నికల ఫలితాల సమాచారం అందించేందుకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల సమీపంలోనే మీడియా ఫెసిలిటేషన్ సెంటర్, పబ్లిక్ కమ్యునికేషన్ సిస్టమ్ ఏర్పాటు చేశామని వివరించారు. బుధవారం సాయంత్రం కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ కుమార్ వ్యాస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా పరమైన చర్యలు ఇతర అంశాలపై సమీక్షించారు. పలు అంశాల్లో అనుసరించాల్సిన విధానాలపై, చేపట్టాల్సిన చర్యలపై ఆయన మార్గదర్శకాలు జారీ చేసారు. అందరూ అప్రమత్తంగా మిగతా 2లో

## పరవాడలో భూ ఆక్రమణలపై తాహశీల్దార్ ఆదేశాలతో

# వీఆర్వో పోలీసులకు ఫిర్యాదు



**పరవాడ, మే 29, మేజర్‌న్యూస్:** గ్రామంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని గత కొంతకాలంగా ప్రజా సంఘాలు ఆందోళనలు,పత్రికలు లో వస్తున్న వార్తలకు రెవెన్యూ యంత్రాంగం కదిలింది. ఇప్పటికే పరవాడలో భూ ఆక్రమణలు అన్ని విధాలుగా అడ్డుకుంటామని తాసిల్దార్ గణపతి రావు చెప్పిన విషయం తెలిసిందే. బుధవారం స్థానిక వీఆర్వో వెంకటేశ్వరరావు భూ ఆక్రమణదారులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు ఆక్రమణల నిలుపుదలకు రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు చేసినప్పటికీ క్రింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంతో ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో తాసిల్దార్ సూచనలు మేరకు వీఆర్వో స్థానిక పోలీస్ స్టేషన్లో ఆక్రమణదారులపై కేసు నమోదు చేయాలని భూముల ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారి పేర్లతో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటే పరవాడలో ప్రభుత్వముల ఆక్రమణ ఇకపై జరగకుండా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం రెవెన్యూ సిబ్బంది అందరూ కూడా ఎన్నికల విధుల్లో ఉండడంతో గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు పెరిగిపోయాయని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో పరవాడ వీఆర్వో ఆక్రమణ నిలుపుదలకు పోలీసులకు ఫిర్యాదు మిగతా 2లో

## దేశ దిమ్మరిగాళ్లకు

# ఎన్నికల్లో చెంపదెబ్బ కొట్టారు

**- బటన్ నొక్కితే ఓట్లు పడవని తేలిపోనుంది**
**- సౌత్‌లో మెజార్టీ నాదే**
**- జనసేన అభ్యర్థి వంశీకృష్ణ కామెంట్స్**




**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన ఎలక్షన్ లలో కనీసం 30 వేలు నుండి 50 వేలు మెజారిటీతో సౌత్ నుండి ప్రజలు తనని గెలిపిస్తున్నారని విశాఖ సౌత్ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలనుండి వచ్చి ప్రజలతో మమేకమై మిగతా 2లో

# కౌంటింగ్‌కు ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి**
**- లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**



**విజయనగరం బ్యూరో, మే 29, మేజర్‌న్యూస్:** ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బంధీగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. లెండి ఇంజనీరింగ్ కళాశాల, జెఎన్‌టియుజివిలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆమె బుధవారం పరిశీలించారు. ప్రతీ నియోజకవర్గ లెక్కింపు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం ఓట్ల లెక్కింపునకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన టేబుళ్లు, సిబ్బంది కూర్చొనే విధానం, ఏజెంట్లకు చేసిన ఏర్పాట్లు, ఆర్ఓలు, అబ్జర్వర్ల సీటింగ్ ఏర్పాట్లు, వివి ప్యాట్‌ల లెక్కింపు గదులు, ట్యాబ్యులేషన్, ఎన్‌కోర్, ఫలితాల రాసేందుకు బోర్డులు, లెక్కింపు కేంద్రాలకు చేరుకొనేందుకు ఏర్పాటు చేసిన మార్గసూచికలు, బారికేడ్లును పరిశీలించారు. ఏజెంట్లు, సిబ్బంది వచ్చివెళ్లేందుకు రెండు వేర్వేరు మార్గాలు ఉండాలని స్పష్టం చేశారు. త్రాగునీరు, టి తదితర పానీయాలను లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతించేది లేదని, వాటికి గదుల బయటే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్ట్రాంగురూముల నుంచి ఇవిఎంలను నేరుగా లెక్కంపు కేంద్రాలకు తీసుకువచ్చే మార్గాన్ని పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేస్తూ కలెక్టర్ పలు ఆదేశాలను జారీ చేశారు.

ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు, వేదికల ఇన్‌ఛార్జులు, నోడల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మూడ్రోజులు మద్యం షాపులు బంద్

**జూన్ 3 నుంచి 5 వరకూ మూతే**




**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** మద్యం దుకాణాలు మూడు రోజుల పాటు మూత పడనున్నాయి. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఓట్ల లెక్కింపు సజావుగా సా గేందుకు, అల్లర్లు చెలరేగకుండా ముందు జాగ్రత్త చర్యగా మూడు రోజుల పాటు వైన్స్ షాపులను బంద్ చేయాలని ఆదేశించింది. జూన్ 4 న కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో అందుకు ముందు రోజు నుంచే వైన్ షాపులు బంద్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలను అన్ని జిల్లాలకు జారీ చేసింది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఎన్నికల కౌంటింగ్‌కు ముందు రోజు నుంచీ హెూటళ్లు, లాడ్జిలలో తనిఖీలు చేపట్టి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని జిల్లాల సిబ్బందిని ఆదేశించారు. అలాగే తప్పుడు ప్రచారం చేస్తున్న సోషల్ మీడియాపై ఓ కన్నేసి ఉంచాలని, తప్పుడు సమాచారం వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

# సీఎస్ జవహర్‌రెడ్డి వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు

**టీడీపీ నేత పల్లా శ్రీనివాస్**



**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** విశాఖలో భూ కుంభ కోణాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి తన నిబద్ధతను నిరూపించుకోవాలని టిడిపి మాజీ శాసన సభ్యులు గాజువాక ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎస్ జవహర్ రెడ్డి , అతని కుమారుడిపైనా సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎస్ స్థాయిలో వున్న ఆయన తన నిబద్ధతను నిరూపించుకోవాలన్నారు. శాఖాపరంగా కూడా దర్యాప్తు చేయాలని, భోగాపురం ఎయిర్ పోర్ట్ పరిసరాల్లో వున్న ఎసైన్డ్ భూములను కొట్టేయాలనే ఆలోచన దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారాన్ని అడ్డుపెట్టుకుని బ్యూరోక్రసీకూడా దోపిడీలకు పాల్పడం ఘోరమన్నారు. జిల్లా స్థాయిలో వున్న అధికారులు కూడా దీనిపై వివరణ ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీల పేరుతో అసైన్డ్ లాండ్స్ డేటా పూర్తిగా తీసుకుని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. డేటాలో వున్న ప్రకారం దళారులతో అగ్రిమెంట్లు ఎవరు చేసుకున్నారో తెలుసుకుని వారికే ఫ్రీ హెూల్డ్ సర్టిఫికెట్లు ఇచ్చారు అని చెప్పారు. జీఓ వచ్చిన పది రోజుల్లోనే రిజిస్ట్రేషన్లు చకచకా జరిగిపోవడం ఆశ్చర్యకరమైన విషయం అని పేర్కొన్నారు . ప్రొసీజర్ ను పక్కనపెట్టి పనులు చక్క పెట్టుకున్నారు. దళితులు, బలహీనవర్గాల అభ్యున్నతికి గతంలో అసైన్డ్ లాండ్స్ ఇవ్వడం కూడా సంక్షేమమే దాన్ని పక్కనపెట్టి వాటిని ఇతర అవసరాలకు చేతులు మారేలా చేయడం సంక్షేమం ఎలా అవుతుందని ప్రశ్నించారు . 596 జీ ఓ ఇచ్చాక ఫ్రీ హెూల్డ్ సర్టిఫికెట్లు మిగతా 2లో

# ఓట్లు లెక్కింపు ప్రక్రియలో సూపర్‌వైజర్ల పాత్ర కీలకం

**- జూన్ 4న ఉదయం 6 గంటలకు శివాని ఇంజనీరింగ్ కళాశాల కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలి**
**- ఓట్లు లెక్కింపు కేంద్రంలో కి సెల్ ఫోన్స్ కు అనుమతిలేదు**
**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్**




**శ్రీకాకుళం, మే 29, మేజర్‌న్యూస్:** ఓట్లు లెక్కింపు ప్రక్రియలో సూపర్ వైజర్లు పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశంలో సాధారణ ఎన్నికల 2024 సంబంధించి జూన్ 4 న శివాని ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్లు లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఓట్లు లెక్కింపు సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ సూపర్‌వైజర్లు రెండవ విడత శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్, కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ కచ్చితమైన, సమర్థవంతమైన ఓట్ల లెక్కింపునకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో సిబ్బందిని సన్నద్ధం చేయడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల మిగతా 2లో

## మైనర్లు వాహనాలు నడిపితే 25వేలు జరిమానా

(మొదటి పేజీ తరువాయి)

తల్లిదండ్రులకు లేదా సంరక్షకులకు రూ. 25వేల జరిమానాతో పాటు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తామన్నారు. తాగి వాహనా లు నడి పితే రూ.10 వేల జరిమా నా విధించడంతో పాటు 6 నెలల జైలు శిక్షను విధిస్తామని వివరిం చారు. రోడ్లపై కార్ల లో సురక్షితం గా ప్రయాణించా లంటే సీటు బెల్టు పెట్టు కోవాలన్నారు. ద్విచక్ర వాహన దారు లు హెల్మెట్ ధ రించాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సంకే తాలను పాటించాలని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదన్నారు.

## జవహర్‌రెడ్డి.. ఆయన కుమారుడిపై సీబీఐ దర్యాప్తు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరికి ఇచ్చారో మొత్తం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే భూ ఆక్రమణలపై పూర్తి స్థాయి విచారణ జరిపిస్తాము అని తెలిపారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాజమండ్రి నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో ఉద్యోగాల కోసం దళారులను నమ్మి మోసపోవద్దు

### ఈపీడీసీఎల్ హెచ్‌ఆర్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం రామక్రిష్ణ

**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖలో ఉద్యోగాలిప్పిస్తామని నకిలీ నియామక పత్రాలను అందిస్తున్న మోసగాళ్ళను నిరుద్యోగులు నమ్మవద్దని ఈపీడీసీఎల్ హెచ్‌ఆర్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం రామక్రిష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీఈపీడీసీఎల్ లో ప్రస్తుతం ఎటువంటి నియామక ప్రక్రియ చేపట్టడం లేదని స్పష్టం చేసారు. ఉద్యోగాలకోసం నియామక ప్రక్రియ చేపట్టినట్లయితే ఉద్యోగ ప్రకటన ను సంస్థ వెబ్ సైట్ లోను, ప్రముఖ తెలుగు, ఆంగ్ల దినపత్రికలలోను ప్రచురించి ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. కాంట్రాక్టు ప్రాతిపదిక పై సబ్ స్టేషన్ల ను నిర్వహించేందుకు కాంట్రాక్టర్లతో సంస్థ ఒప్పందం కుదుర్చుకొంటుందని, అందులో పనిచేసే సిబ్బంది తో కానీ, వారి నియామక ప్రక్రియతో కానీ ఏపీఈపీడీసీఎల్ కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసారు. ఏపీఈపీడీసీఎల్ పేరున నియామక పత్రాలను అందించేందుకు కాంట్రాక్టర్లకు కూడా అనుమతి లేదని తెలిపారు. అయినప్పటికీ నిరుద్యోగులకు విద్యుత్ సబ్ స్టేషన్లలో కాంట్రాక్టు ప్రాతిపదిక పై పనిచేసే షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులకు నకిలీ నియామక పత్రాలను ఇచ్చి మోసగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇటువంటి నకిలీ నియామకాలను నమ్మి మోసపోవద్దని, ఏపీఈపీడీసీఎల్ లో ఉద్యోగ నియామకాల కోసం www.apeasternpower.com వెబ్సైటు లో కానీ, ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని హెచ్‌ఆర్ డిపార్ట్మెంట్ సిజిఎం ను నేరుగా కానీ సంప్రందించి వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు.


## ఏపీ సీఎస్, ఆయన తనయుడిపై విచారణ చేపట్టాలి

### ఏపీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ డిమాండ్



**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** ఏపీలో సుమారు రూ.2 వేల కోట్ల అసైన్డ్ భూముల్ని కాజేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ జవహర్ రెడ్డి, ఆయన తనయుడిపై తక్షణమే విచారణ జరిపించాలని ఏపీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ ప్రణవ్ గోపాల్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నెల రోజుల్లో పదవీ విరమణ చేయనున్న సీఎస్ ఒక్క విశాఖ పరిధిలోనే 800 ఎకరాల భూ కుంభకోణాలకు పాల్పడిన విషయమై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. దొంగలు , దొంగలు ఊళ్లు పంచుకున్నట్టు జగన్ రెడ్డి గ్యాంగ్ ఉత్తరాంధ్రలో పేదలు, దళితుల అసైన్డ్ భూముల్ని దోచుకొని, పంచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. జీవో 596 విడుదల్కైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని లావాదేవీలపైనా విచారణ చేపట్టాలన్నారు. ఆ జీవోను అడ్డం పెట్టుకుని సీఎస్ తన కుమారుడికి భూముల్ని కట్టబెట్టారని మండిపడ్డారు. విశాఖలో ఇప్పటికే జగన్ రెడ్డి అండ్ కో రూ.40 వేల కోట్ల విలువైన భూముల్ని కాజేశారని, టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ భూ భాగోతాలపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయించి విచారణ జరిపిస్తామని హెచ్చరించారు. సీఎస్ భూ దోపిడిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి సీబీఐతో వెంటనే విచారణ జరిపించాలని ప్రణవ్ డిమాండ్ చేశారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల



**నరసన్నపేట, మే 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట విద్యుత్ సబ్టేషన్ నిర్వహణ పనులు నిర్వహించే నిమిత్తము 31వ తేదీ (శుక్రవారం) ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు నరసన్నపేట,సత్యవరం,తామరాపల్లి, బొరిగివలస, జమ్మూ, కరగాం కంబకాయ గొట్టి పల్లి, దూకులపాడు, ఈదులవలసజంక్షన్, చల్లబంద, కుసుమ పోలవలస, జిల్లేడు మాకీ వలస, చీడివలస, జడూరు, పిరువాడ, యాట్ల బసివలస గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుతుందని వినియోగదారులు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు తెలియజేశారు.

## అనుమానాస్పద రీతిలో ఎల్ఐసి ఏజెంట్ మృతి



**పలాస/మందస, మే 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం మందస గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కాశి వెంకటేశ్వరరావు అను మానాస్పద రీతిలో బుధవారం మధ్యాహ్నం మృతి. చెందాడు. తన ఇంటిలో ఫ్యాన్ కి పూరి ఏసుకొని ఎల్ఐసి ఏజెంట్ ముద్దు పేరు పంతులు చనిపోయాడని గ్రామంలో పుకారు షికారు చేస్తుంది అయితే దీని కారణాలు పూర్తిగా అన్ని కోణంలోమందస పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ దిశలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు మృతునికి ఒక భార్య కుమార్తె ఉన్నారు.

# విశాఖలో 140 సున్నిత ప్రాంతాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని సమర్థవంతంగా కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ ఎన్.ఐ.సి. వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి జిల్లాలో చేపట్టిన చర్యలను, జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున వివరించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్ట భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని, మూడంచెల విధానంలో భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచామని చెప్పారు. కేంద్ర బలగాలతో పాటు సివిల్ పోలీసులు భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకొని 134 సీసీ కెమెరాలు అమర్చామని, వాటిని మానిటరింగ్ రూమ్ కు అనుసంధానం చేశామని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి ఏయూ పరిధిలో ఏడు హాళ్లు గుర్తించామని, నియోజకవర్గానికి రెండేసి చొప్పున మొత్తం 98 టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 140 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ఒక్కో టేబుల్ కు గాను ఒక్కో కౌంటింగ్ సూపర్ వైజర్, ఒక్కో కౌంటింగ్ అసిస్టెంటు, ఒక్కో మైక్రో అబ్జర్వర్ను నియమించామని చెప్పారు. పార్లమెంటు పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియను మూడు రౌండ్లలో నిర్వహించనున్నామని, దానికి గాను రెండు హాళ్లను గుర్తించామని, 18 టేబుళ్లను కేటాయించామని వివరించారు. 18 మంది కౌంటింగ్ సూపర్ వైజర్లను, 36 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను, మరొక 18 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని పేర్కొన్నారు. జిల్లాలోని అసెంబ్లీలకు వచ్చేసరికి పార్లమెంటుతో కలిపే అన్ని ఏర్పాట్లు చేశామని అదనంగా పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి మరొక మూడు రౌండ్లు పార్లమెంటు పరిధిలో పెరుగుతాయని స్పష్టం చేశారు. అసెంబ్లీల పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు గాను ఐదు హాళ్లలో 33 టేబుళ్లు ఏర్పాటు చేశామని, 15 రౌండ్లలో లెక్కింపు పూర్తి కానుందని వెల్లడించారు. 24 మంది అదనపు ఏఆర్వోలు, 33 మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, 57 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 33 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని జిల్లా కలెక్టర్ వివరించారు. సంబంధిత అధికారులకు, సిబ్బందికి తొలి విడత శిక్షణ అందించామని, ఈ నెల 25న తొలి విడత ర్యాండమైజేషన్ పూర్తయ్యిందని, జూన్ 2వ తేదీన రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహిస్తామని వివరించారు.

**140 సున్నిత ప్రాంతాలను గుర్తించాం :- పోలీస్ కమిషనర్**

జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్ చెప్పారు. జిల్లాలో 140 సున్నిత ప్రాంతాలను గుర్తించామని అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇప్పటి నుంచే పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. నిత్యం పెట్రోలింగ్ చేస్తున్నామని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థుల ఇళ్లను కూడా గుర్తించామని అన్ని విధాలుగా అప్రమత్తంగా ఉన్నామని పేర్కొన్నారు. నగర పరిధిలో జరిగే అన్ని సంఘటనలను పర్యవేక్షించేందుకు అనుగుణంగా ఎక్కడిక్కడ సీసీ టీవీలు అమర్చామని వాటిని కమాండ్ కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేశామని వివరించారు.సమావేశంలో విశాఖ తూర్పు ఆర్వో కె. మయూర్ అశోక్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఆర్వో హుస్సేన్ సాహెబ్, గాజువాక ఆర్వో లక్ష్మారెడ్డి, పెందుర్తి ఆర్వో శేష శైలజ, భీమిలి ఆర్వో భాస్కర రెడ్డి, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఆర్వో అఖిల, దక్షిణ నియోజకవర్గ ఆర్వో మూర్తి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పరవాడలో భూ ఆక్రమణలపై తాహసిల్దార్ ఆదేశాలతో

# వీఆర్వో పోలీసులకు ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో ఆక్రమణదారులు భయపడే పరిస్థితి నెలకొంది. రాజకీయ నాయకుల జోక్యంతో ఇంతకాలం ఆక్రమణలు జరిగిన ఉద్యోగులు రెవెన్యూ అధికారులు చర్యలతో పరవాడలో కొంతమేర ఆక్రమణలు నిలుపుదల జరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ పై ఫిర్యాదు చేసిన వీఆర్వో వెంకటేశ్వరరావు ను వివరణ కోరగా పరవాడలో తాము ఆక్రమణలు తొలగింపుకు ప్రయత్నాలు చేస్తున్న ఆక్రమణ చేసిన వారు వాటిని తొలగించకుండా అడ్డుకుంటున్నారని, అలాగే తాము ఎన్నికల విధులలో ఉన్న సమయంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో వాటిపై చర్యలలో భాగంగానే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రభుత్వ భూఆక్రమణలపై వీఆర్వో చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# దేశ దిమ్మరిగాళ్లకు ఎన్నికల్లో చెంపదెబ్బ కొట్టారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకోసం పనిచేసే ప్రజాబలం ఉన్న మచ్చలేని నాయకుడెవరో విశాఖ వాసులకు తెలుసని చెప్పారు. తనకు మాటలు చెప్పుకుని కోటరీలు చుట్టూ తిరగ డం రాదన్నారు. అందుకనే మాటలు చెప్పుకుని కోటరీల చుట్టూ తిరిగే దేశ దిమ్మ రిగాళ్లకు విశాఖ ప్రజలు చెల్లుమని చెంపదెబ్బ కొట్టారన్నారు. ఆంధ్రా ప్రజలు తెలివైనవారని, ప్రజలకు పప్పూ, బెల్లాలు పంచినట్లు డబ్బులు పడేసి , అన్నీ నేనే , నేను తప్ప ఇంకెవరూ గొప్ప కాదని విర్రవీగుతున్న వారికి ప్రజలు ఈ ఎన్నికల లో కాల్చి వాత పెట్టారన్నారు. ధనబలంతో విర్రవీగిన కామరాజు వంటి రాజకీ య బ్రోకర్లను ఓటుతో గట్టిగా బుద్ధిచెప్పి తరిమికొట్టబోతున్నారన్నారు. విశాఖ సౌత్ నియోజక వర్గాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. వచ్చేది కూటమి ప్రభుత్వమని జగన్ కి బాగా తెలుసు కాని జూన్ 4న జరిగే కౌంటింగ్‌కి ఏజెంట్‌లు ఉండరని మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆరోపించారు. జగన్ హయాం లో అభివృద్ధి కుంటుపడి, ప్రాజెక్టులు పడకేసాయన్నారు. రాష్ట్రంలో బట న్ నొక్క డం కాదు,

ప్రజలకు ఉపాది, అభివృద్ధి ముఖ్యమన్నారు. ఉమ్మడి విశాఖలో 15 నియోజకవర్గాల్లో 14 గ్యారెంటీగా గెలుస్తున్నామని, సౌత్ ప్రజలు నన్ను గెలిపి స్తుంటే జగన్‌కి అమ్ముడుపోయిన కొన్ని చానల్స్ ఓడిపోతున్నానని చెప్పడం విడ్డూ రంగా ఉందన్నారు. అలాంటి వారికి చాలంజ్ చేస్తున్నా నేను ఓడిపోతే రాజకీ యాల్లో తప్పుకుంటా దమ్ముంటే ఆ చానల్స్ మూసుకుంటారా...అని ఛాలెం జ్ చేసారు. పవర్ స్టార్ పవరేంటో 4 వ తేదీన చూస్తారు. పవన్ కళ్యాణ్ అండ తో పదిరోజుల్లో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్ర దేశ్ సీఎం గా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు అని ఛాలెంజ్ విసిరారు.

# ఓట్లు లెక్కింపు ప్రక్రియలో సూపర్ వైజర్లు పాత్ర కీలకము

(మొదటి పేజీ తరువాయి)

2024 సంబంధించి జిల్లాలో ఎలాంటి సంఘటంటాలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించిన అందరికి ధన్యవాదాలని తెలిపారు, ఎన్నికల నిర్వహణ స్పూర్తితో ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రం లో పిఓ కు ఎంత బాధ్యత ఉందొ అదే బాధ్యత ఓట్లు లెక్కింపు కేంద్రంలో సూపర్ వైజర్లు పై ఉందన్నారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో ఓట్లు లెక్కింపు కేంద్రంలో పని చేయవలసి ఉంటుందని, ఎటువంటి సొంత నిర్ణయాలు తీసుకోకూడదని తెలిపారు. ఓట్లు లెక్కింపులో ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని చూచించారు. కౌంటింగ్ కు విధులు కేటాయించిన సిబ్బంది అందరు జూన్ 4 న ఉదయం 6 గంటలకు శివాని ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవలన్నారు. ఓట్లు లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం మరియు 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలను వివిధ బ్లాక్ లలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి సెగ్మెంట్లలో ఓట్ల లెక్కింపుకు కోసం 14 టేబుళ్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియలో ఏ సమస్య వస్తే వెంటనే ఆర్ఓ కు తెలియజేయాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత బెల్ కంపెనీ ఇంజనీర్ల అందుబాటులో ఉంటారాని వెంటనే వారికి తెలియజేయాలన్నారు. ఓట్లు లెక్కింపు కేంద్రంలోకి ఆర్ ఓ లు, ఎన్నికల పరిశీలకులు మాత్రమే సెల్ ఫోన్స్ తీసుకెళ్ల వచ్చుని, మిగిలిన అధికారులు, సిబ్బంది ఎవ్వరు కూడా కౌంటింగ్ కేంద్రం లోని సెల్ ఫోన్స తీసుకెళ్లారాదని, అక్కడ సెల్ ఫోన్స్ కోసం ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుం దని తెలిపారు. ఎలక్ట్రానిక్‌గా ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ , ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌లు , ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్స్ ( ట్రయల్స్) వంటి వివిధ అంశాల పై, కౌంటింగ్ సూపర్‌వైజర్‌లు, అసిస్టెంట్ సూపర్‌వైజర్‌లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈవియం లు మరియు పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి, ఫారం 13, 13 దీ,13, 17కి సంబంధించి, కౌంటింగ్ ప్రక్రియలో పాటిం చాల్సిన ఆయా విషయాలపై పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. శిక్షణా తరగతుల్లో పలువురు సూపర్‌వైజర్‌లు, అసిస్టెంట్ సూపర్‌వైజ ర్‌లు అడిగిన పలు సందేహాలను జాయింట్ కలెక్టర్, ఆముదాలవలస శాసన సభా నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎం నవీన్ నివృత్తి చేశారు. ఈ శిక్షణా తరగతులలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వ హణ అధికారి ఎం.వెంకటేశ్వర రావు, నోడల్ అధికా రి ఎన్.బాలాజీ, మాస్టర్ ట్రైనర్లు శేష గిరి మెప్మా పిడి కిరణ్ కుమార్, ఓట్లు లెక్కింపు సూపర్వైజర్లు, అసిస్టెంట్లు సూపర్వైజర్లు తదితరులు హాజరైయారు.

# ఆలూ లేదూ చూలూ లేదు..చికెన్ పెసరట్టంట!

### జగన్ ప్రమాణ స్వీకారం రోజున ప్రత్యేక మెనూ




**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** ఆలూ లేదు, చూలూ లేదన్నట్టుంది వైసీపీ నేతల తీరు. సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఇంకా ఫలితాలే విడుదల కాలేదు. అప్పుడే జగన్ రెండోసారి సీఎం అంటూ ఇప్పటికే వైసీపీ నేతలు ప్రకటించేసుకున్నారు. విశాఖలోనే సీఎంగా జగన్ జూన్ 9న ప్రమాణ స్వీకారం ఉంటుందని, ఆ రోజు నుంచే పాలనా రాజధానిగా విశాఖ నుంచే పాలన ఉంటుందంటూ సీనియర్ నేత బొత్స కూడా ప్రకటించేశారు. అయితే జగన్ ప్రమాణ స్వీకారం రోజున అతిథులకు విందు అంటూ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమ కమిటీ ఆహార విభాగ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి పేరిట ఏకంగా మెనూను ప్రకటించడంపై అన్ని వర్గాలూ నవ్వుకుంటున్నాయి. అందులోనూ అల్పాహారంలో వెజ్, నాన్ వెజ్ అంటూ వంటకాల జాబితాను విడుదల చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. లంచ్‌లోనూ శాఖాహారులకు గోంగూరు పప్పు వంటివి వడ్డిస్తే, మాంసాహారులకు ఆంధ్రా చికెన్ కర్రీ వంటి పలు రకాల్ని వడ్డిస్తామని, స్వీట్లు కూడా ఉంటాయని నేతలు చెబుతుండడం గమనార్హం. ఓ వైపు భారీ ఎత్తున పోలింగ్ నమోదు కావడం, చరిత్ర తిరగరాసే విధంగా పోస్టల్ బ్యాలెట్లు నమోదు కావడంపై కూటమి నేతలదే విజయం అంటూ ఇప్పటికే పందాలు జోరుగా సాగుతున్నాయి. ఎవరి ధీమాలో వారుండొచ్చు కానీ విశాఖలో హొటళ్లన్నీ ఖాళీ లేవని, ప్రైవేట్ ట్రావెల్స్ జూన్ 9నాటికి భారీగా ధరలు పెంచేశాయని, లక్షలకు లక్షలమంది జగన్ ప్రమాణ స్వీకారానికి హాజరవుతారంటూ చెబుతున్న వైసీపీ నేతల మాటల్ని జనం మాత్రం నమ్మడం లేదని చెప్పొచ్చు.

## భూ దోపిడీలపై సమగ్ర విచారణ జరపాలి

### - భూ కబ్జాలకి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి
### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం

**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** విశాఖలోను, భోగాపురం చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రధాన ప్రాంతాల్లో 800 ఎకరాలు పేద రైతుల దగ్గర నుంచి అక్రమంగా అసైన్డ్ భూములను దొడ్డిదారిన రాయిం చుకున్నట్టు వస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విశాఖను రాజధానిగా చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనతో అక్రమార్కుల భూతంధాలకు అడ్డు అదు పు లేకుండా పోతోందని, అధికార అండతో వేల కోట్ల రూపాయలు విలువైన భూములను అన్యాక్రాంత మవుతున్నాయన్నారు. విశాఖపట్నం అభివృద్ధి అం టే ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమేనా మీ అభి వృద్ధి అని సూటిగా ప్రశ్నించారు. విశాఖపట్నంలో వేల కోట్ల రూపాయలు విలువచేసే రుషికొండ, దబ్బంద, కుసులవాడ ప్రాంతాల్లో ఉన్న వందల ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయని గుర్తు చేశారు. భూముల కుంభకోణాలకు సంబంధించి నిత్యం పత్రికల్లో, మీడియాల్లో అనేక కథనాలు వస్తున్నా ప్రభుత్వ, పేదల భూములను కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలే భూ కబ్జాదారులకు సహకరించడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పైనే భూ కుంభకోణాల ఆరోపణలు వస్తే వాటిపై విచారణ జరపాల్సిన విశాఖ జిల్లా కలెక్టర్ అలాంటివి జరగలేదని చెప్పడం అన్యాయమన్నారు. నాడు చంద్ర బాబు నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై రెండు సిట్‌లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని, తమ అనుయాలను రక్షించుకునేందుకే సిట్ నివేదికలను బహిర్గతం చేయలేదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమౌతుందన్నా రు. గతంలో వైసీపీ నేత, మంత్రి ధర్మాన ప్రసాద్‌రావు ఎన్నికలకు ముందు సంచలన వ్యాఖ్యలు చేశారని, కడప నుంచి ఎవరో వచ్చి శ్రీకాకుళం జిల్లా, చుట్టుపక్కల ప్రాంతాల్లో భూదందాలకు పాల్పడుతు న్నారని చేసిన వ్యాక్యలు ప్రస్తుతం జరుగుతున్న భూ వ్యవహారాలపై అనేక అనుమానులు వ్యక్తం అవుతు న్నాయన్నారు. గతంలో ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల సాగులో వున్న అసైన్డ్ భూములను లాక్కొని మోసం చేశారు. అర్బన్ ఎగ్లామిరేషన్ పేరుతో ఏళ్ళతరబడి విశాఖ నగరం చుట్టు ఉన్న మండలాల్లో పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వలేదు. అలాంటిది పేదల సాగులో ఉన్న భూములను దర్జాగా అక్రమాలకు పాల్పడుతున్న ల్యాండ్ మాఫీయాపై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయనన్నారు. ప్రభుత్వం వెంటనే భూ వ్యవహారలపై సమగ్ర విచారణ చేయించి, అక్రమార్కులను శిక్షించి, ప్రభుత్వ, ప్రజల భూములు కాపాడాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందన్నారు.

## ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం



**చోడవరం, మే 28, మేజర్‌న్యూస్:** మండలంలోని అంబేరుపురం గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. శరగడం వారు, కొండకింది మేళ1,2, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భాగంగా పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, సారే సమర్పించి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సాయంత్రం ఉత్సవంలో భాగంగా మహిళల కోలాటం, భజన కార్యక్ర మం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు శరగడం లక్ష్మి, నాగేశ్వర రావు, ఆలయకమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### అంబేరుపురంలో ఘనంగా

## హనుమాన్ జయంతి వేడుకలు ప్రారంభం



**చోడవరం, మే 28, మేజర్‌న్యూస్:** మండలంలోని అంబేరుపురం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం ఆంజనేయ స్వామికి సింధూరం, తమలపాకులు, నిమ్మకాయలు, వడమాల, అప్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయం త్రం 4:.30 గంటల నుండి శ్రీరామ జయ రామ యాకహనం నామ సంకీర్తన కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధలతో ప్రారంభించారు. అలాగే జూన్ 1వ తేదీ హనుమా న్ జయంతి వరకు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని, హనుమాన్ జయంతి శనివారం నాడు భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక భక్తులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భజన బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వరూపానంద స్వామిని కలసిన వైవీ



**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** చిన ముషిడి వాడ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానంద స్వామిని బుధవారం వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి కలిశారు. స్వామి వారి ఆశీస్సులందుకున్నారు. సుబ్బారెడ్డితో పాటు విశాఖపట్నం సౌత్ ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్ కుమార్, కావలి ఎమ్మెల్యే రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాజశ్యామల అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి నుంచి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రోడ్డు భద్రతపై పిల్లలకు అవగాహన



**తెర్లాం, మే 29, మేజర్‌న్యూస్:** రోడ్డుపైన ప్రయాణించేటప్పుడు తగు జాగ్రతలు పాటించాలని స్థానిక జెడ్ పి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం ఎం రమేష్ అవగాహన కల్పించారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రోడ్డు పక్కన ఆటలు గాని సంచారం చేయరాదని క్రమశిక్షణా అవసరమని ఆయన అన్నారు. అలాగే చదువులో పోటీతత్వం ఏర్పడి ఉన్నత చదువులపైన దృష్టి సారించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు సింహాచలం పిల్లలకు సైన్స్ సబ్జెక్ట్ పైన పలు రకాల సూచనలు సలహాలు అందించారు. అలాగే ఉపాధ్యాయులు కె. విసు గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణ మూర్తి పిల్లలకు పాఠకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మధుసూదనరావు



**పూసపాటిరేగ, మే 29, మేజర్‌న్యూస్:** మండలంలోని కందివలస జడ్పీ ప్రాథమిక పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు వై మధుసూదన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ ఏపీపీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు కృష్ణాజిల్లా గుడివాడలో బుధవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఏ సదాశివరావు ఏకగ్రీవంగా ఎన్నికవుగా, జిల్లాకు చెందిన డి ఈశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సంఘం తరుపున రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికవ్వడం తనలో మరింత బాధ్యతను పెంచిందని, రానున్న కొత్త ప్రభుత్వంలో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా మధుసూదన్ రావు స్పష్టం చేశారు.

### నేడు రావికమతం సబ్ స్టేషన్ పరిధిలో

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**రావికమతం, మే 29, మేజర్‌న్యూస్:** స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏపీ ట్రాన్సకో నర్సీపట్నం ఇఇ రామకృష్ణారావు తెలిపారు. సబ్ స్టేషన్ లో కొత్తగా అమర్చిన అదనపు ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన సాంకేతికపరమైన పనులు పూర్తి చేయాల్సి ఉన్నందున గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సరఫరా నిలిపిస్తున్నామని వినియోగదారులు ఇ అసౌకర్యానికి సహకరించాలని ఆయన కోరారు.

### బాడంగి గ్రంథాలయంలో విద్యార్థులకు

## కబడ్డీ కంప్యూటర్ బేసిక్స్



**బాడంగి, మే 28, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఆదేశాలు మేరకు వేసవి శిక్షణా తరగతులలో భాగంగా బుధవారం బాడంగి గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు బాడంగి గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు పిడ్రంగి వలస గ్రామ ప్రభుత్వ పాఠశాలప్రధానోపాధ్యాయులు రవి కుమార్ కంప్యూటర్ బేసిక్స్ నేర్పించడంతో పాటు చదరంగం, కథలు చదివించడం,ఆటలు అడించడం నిర్వ హించారు వీటితో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే అన్ని రకాల పుస్తకాలతో పాటు 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉన్నవి కావున విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



**పార్వతీపురం, మే 29, మేజర్‌న్యూస్:** జిల్లాలో బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని కార్మికశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ అధికారి మరియు సహాయ కమీషనర్ కె. రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర కార్మికశాఖ కమీషనర్ వారి ఆదేశాల మేరకు కార్మికశాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా జిల్లాలో జూన్ 1వ తేది నుండి జూన్ 30 వ తేది వరకు చైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 14సంవత్సరాల వయస్సు లోబడిన పిల్లలు షాప్స్, సంస్థలు, వాణిజ్య సంస్థలు, హెూటల్స్, సినిమా హాలులో, మెకానిక్ షెడ్స్, రెడీ మేడ్ దుకాణములు, కిరాణా షాప్స్, డిపార్ట్మెంట్స్ స్టోర్స్, వెల్డింగ్ షాప్స్, తోపుడు బండ్లు, మోటార్ రవాణా వంటి ప్రమాద రహిత ప్రదేశములలో పని చేయరాదని, ప్రమాదకరమైన ప్రదేశములలో 18 సంవత్స రాల లోపు బాల బాలికలను పనిలోపెట్టుకోకూడదని తెలిపారు. కార్మికశాఖ చట్టాలకు వ్యతిరేకంగా ఎక్కడైనా బాలబాలికలు పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించినచో అందుకు కారణమైన సదరు యాజమాన్యం పై బాల కార్మికుల చట్టం 1986 అనుసరించి తగుచర్య తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. పార్వతీపురంమన్యం జిల్లాను బాలకార్మిక రహిత జిల్లాగా మార్చడమే కార్మికశాఖ ముఖ్యఉద్దేశం అని కార్మికశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ అధికారి తెలిపారు.

## ఫౌండేషన్ తరుపున ఆర్థిక సహాయం



**భీమునిపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమాల్లో భాగంగా, భీమిలి నేరేళ్ళవలస కాలనీ కి చెందిన కోలా అభిషేక్ (10 సంవత్సరాలు) కరాటే లో వివిధ విభాగాల్లో , నేషనల్, డిస్ట్రిక్ట్ లెవెల్లో , సుమారు 8 పతకాలు సాధించి, ఇంకా నేషనల్ స్థాయిలో , పోటీలో పాల్గొనేందుకు, ఈ అబ్బాయి పేదవాడైనందున, ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ ఉదారతతో ఖర్చులకు గాను 5000/- రూ. ఆర్థిక సహాయం చేసినారు.

# మద్యంకు అమ్మకాలకు మూడు రోజులు శలవులు

**వంగర, మే 29, మేజర్‌న్యూస్:** మందుబాబులకు మూడు రోజులు బ్యాడ్ న్యూస్ గా చెప్పక తప్పదు.జూన్ 3,4,5 రోజుల్లోమూడు రోజుల పాటు మద్యం షాపులు మూతపడనున్నాయి. జూన్ 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాలపై నిషేధం విధించారు. ఈ మూడు రోజులు మద్యం అమ్మకాలు ఉండవని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ మేరకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నిజిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లునట్లు తెలిసింది. జూన్ 4న కౌంటింగ్ కేంద్రాల దగ్గర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టామని రాష్ట్రవ్యాప్తంగా హెూటల్స్, లాడ్జీలలో తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల అధికారులకు సూచించారు. అంతేకాదు సోషల్ మీడియాలో జరిగే ప్రచారం, వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని.. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.జూన్ 4న ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కించనున్న విషయం విధితమే. ఈ కారణంగానే మద్యం షాపుల్ని మూసివేస్తున్నారు. ఎన్నికల ఓట్ల కౌంటింగ్ ముందు రోజు నుంచి, కౌంటింగ్ ముగిసిన మరుసటి రోజు వరకు మద్యం అమ్మకాలను నిషేధించారు. అంతేకాదు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, సంబరాలకు కూడా అనుమతి లేదని, బాణసంచా వంటివి కాల్చడానికి వీల్లేదని పోలీసులు ఇప్పటికే తెలిపారు. కౌంటింగ్ సమయంలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నామని, కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమల్లోఉంటుంది. మద్యం విక్రయాలకు మూడు రోజులు శలవులు ప్రకటిం చటం తో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మందు బాబులకు నిద్రపట్టదు. ఈ మూడు రోజులు మందు విక్రయాలు బంద్ కావటం తో,ముందుగానే ప్రతీ గ్రామంలో ఉన్నటువంటి బెల్టు షాపులనడుపుతున్న వారు జూన్ మూడుకు ముందే మద్యం ను,మందుషాపు లు వద్ద నుండి తరలించటానికికి ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.ముందుగా పోలీసు లు బెల్టుషాపుల కు మద్యం బాటిళ్ల వెళ్లకుం డా చేసేందుకు అవసరమైన ముందస్తు చర్యలుచేపట్టవ లసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పక తప్పదు.రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు సంబంధించి జూన్ 4 న కౌంటింగ్ చేపట్టనున్నారు. “జూన్ 4న తాగేసి ఎంజాయ్ చేద్దామని ఫిక్స్ అయిన మందుబాబులకు ప్రభుత్వం షాకింగ్ న్యూస్ చెప్పిందని చెప్పాలి. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఏపీలో జూన్ 3 నుంచి జూన్ 5 వరకు అంటే.. మూడు రోజుల పాటు అన్ని జిల్లాల్లో మద్యం అమ్మకాలను నిలిపివేస్తున్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ఎలక్షన్ కమిషన్ ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం.

# నిప్పుల కొలిమిలో ఉక్కపోతతో జనం విలవిల



**వంగర, మే 29, మేజర్‌న్యూస్:** నిప్పుల కొలిమి వలే బానుడు మంటలుప్రభావంనకు ఉక్క పోత తోడు కా వటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అదేవిదంగా చెఱకు తదితర పంటలుపూర్తిగా ఎండిపోతున్నాయి.ఈ భానుడి భగ,భగలు,పూర్తిగా గాలి లేకపోవటం తో జనాలు ఉక్కపోత,చమటలకు అల్లాడి పోయారు. చమటలు వల్ల పూర్తిగా నీరసించి పోయి ఇబ్బందులు పడ్డారు.గత మూడు రోజులుగా మండే ఎండలకు ఇళ్లలో మంటలు,బయటకు వస్తే ఉక్కపోత చమటలకు ప్రజలు గ్రామాల్లో చెట్లు కిందకు వెళ్ళటం కనిపించింది. మూడు రోజులుగా ఎండలు నిప్పుల కొలిమిని తలపించటం ఇక్కడ 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదుకావటం బహుశ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగాయని వృద్దులు అందోళన తో చెప్పారు. మరో మూడు రోజుల పాటు ఎండలు ఇక్కడ మండనున్నాయని, తీవ్ర వడగాలులు వీయనున్నాయని సమాచారం తో జనాలు అల్లాడి పోతున్నారు. ప్రజలు మరో మూడు రోజులపాటు సూర్యుడి భగభగల నుంచి తమను తాముకాపాడుకోవాలని సూచించింది. బుదవా రం నాడు మాత్రం వంగర తదితరఅ నేక మండలాల్లో తీవ్రవడగాల్పులు తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావటం కనిపించింది. మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి ఎండ ప్రభావం చూపనున్నట్లు సమాచారం. నిప్పుల కొలిమి నితలపించే విధంగా బానుడు మంటలకు ఒక వైపు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికాగా, మరోపక్క పంట పొలాల్లో చెఱకు,అరటి,నువ్వ,వేసవి వరి పంటలు ఎండిపో తున్నాయి.

మండే ఎండలకు సరియైన వర్షాలు లేక పోవటం తో పంటలు మాడి పోవటంతో రైతులు తీవ్ర ఆందోళనచెందుతున్నారు. మండలంలో సంగాం, ఓనెఅగ్రహారం, రాజుల గుమ్మడ,చినరాజులు గుమ్మడ, తలగాం,రుషింగి శివ్వాం, నీలయ్య వలస, శ్రీహరిపురం,తదితర గ్రామాల్లోచెఱకు పంటను వేశారు. నీరు లేక,మండే ఎండలకు చెరుకు,నువ్వు, అరటి పంటలు పూర్తిగా ఓడి,ఎండిపోవడం వల్ల రైతులు చెమటోడ్చి మదుపు పెట్టిన పంటలు.పాడవ్వటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు.


# రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కడం హర్షణీయం: ఎపిటిఎఫ్



**బొబ్బిలి, మే 29, మేజర్‌న్యూస్:** గుడివాడలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నూతన జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గం లో విజయనగరం జిల్లాశాఖ కోటాలో బొబ్బిలి మండలం నుండి మడక బలరాం నాయుడు, శ్రీ దాసరి వెంకట నాయుడు లకు రాష్ట్ర కార్య నిర్వహణా సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షనీయమని ఎపిటిఎఫ్ బొబ్బిలి మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ సీర సన్యాసి నాయుడు, బి.సుధాకర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ చప్ప వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ గంట సత్యనారాయణ, సి.హెచ్. రామారావు, జిల్లా కౌన్సిలర్ మరడాన పోలినాయుడు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన బలరాం నాయుడు, వెంకట నాయుడు లు ఎపిటిఎఫ్ సంఘ అభివృద్ధికి కృషి చేసి, సంఘ పటిష్ఠతకు దోహదపడతారని బొబ్బిలి మండల శాఖ, జిల్లాశాఖ బాధ్యులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చోరీకి గురైన బంగారాన్ని త్వరగా ఇప్పించండి

### బాధితుడు త్రినాధ నాయుడు



**బొబ్బిలి, మే 29, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణం కు చెందిన గొట్టపు త్రినాద్ రావు ప్రతి ఏడాది తీర్థయాత్రలో జరుపుకుంటారు.అందులో ఈ ఏడాది మే 14 తేదీన కాశీ పుణ్యక్షేత్రాన్ని దర్శించడానికి వెళ్లడం జరిగింది మే 18 తేదీ తిరుగు ప్రయాణ సమయంలో వారణాసి కంటోన్మెంట్ రైల్వే స్టేషన్లో ప్లాట్ఫారం నెంబర్ 1 లో ఉదయం 9 గంటల సమయంలో ఆయన భార్య భవాని మెడలో ముగ్గురు గుర్తుతెలియని మహిళలు వెనక నుండి వచ్చి తోటి ప్రయాణదులుగా నటించి ఆమె మెడలో 68 గ్రాముల బంగారు చైన్ (పుస్తెలతాడు, మంగళ సూత్రాలు ) కట్టర్ తో గుర్తు తెలియకుండా కట్ చేసి మాయమైపోయారని బాధితులు త్రినాధరావు అన్నారు. ఆయన బుధవారం బొబ్బిలి విలేకరులతో మాట్లాడుతూ చైన్ దొంగలించిన వెంటనే వారణాసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జి ఆర్ పి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వెంటనే స్టేషన్ ఎస్ హెచ్ వో హేమంత్ సింగ్ స్పందించి సీసీ ఫుటేజ్ లో దొరికిన వెంటనే పోలీసులను చైతన్యం చేయడంతో వెంటనే దొంగలను పట్టుకోవడం జరిగింది. ఆ మహిళలను తామే దొంగిలించామని అంగీకరించరు వాళ్లని పోలీసులు

అదుపులో తీసుకోవడం జరిగింది. ఆ బంగారాన్ని వేరే ఒకరి ద్వారా తరలించడంతో బంగారు వారి దగ్గర ఉందని అన్నాడంతో పోలీసులు ఆ పనిలో నిమగ్నమై ఉన్నారు. 10 రోజులైనప్పటికీ బంగారం యొక్క ఆచూకీ తెలియటం లేదని మెసేజ్ ద్వారా హేమంత్ సింగ్ చరవాణిలో తెలిపారు. త్వరగా స్పందించి తమ బంగారం ఇప్పించాలని అయన కోరుతున్నారు.

# బూత్ క్రమం ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

### ఏపీ అంగన్వాడీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు బి రాధ




**సాలూరు, మే 29, మేజర్‌న్యూస్:** ప్రపంచ బూత్ క్రమం ఆరోగ్యం పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా సాలూరు పట్టణంలో బుధవారం సాలూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఏపీ అంగన్వాడి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు బలగ రాధ, సూపర్వైజర్ ఎస్ భారతి ఆధ్వర్యంలో ప్రపంచ బూతు క్రమం ఆరోగ్యం పరిశుభ్రత దినోత్సవం పై అవగాహన సదస్సును ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ అంగన్వాడీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు బలగ రాధ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ భారతి లు మాట్లాడారు. 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు కిశోర బాలికలలో ఎక్కువ శాతం రక్తహీనత లోపానికి గురవుతున్నారని తెలిపారు. అందుకు కారణం కిషోర్ బాలికలు నెలసరి అయ్యే సమయంలో పరిశుభ్రత పాటించకపోవడం వలన బ్యాక్టీరియా ఫామ్ అయ్యి ఓవర్సీస్ లో సిస్థులుగా ఏర్పడి ఇన్ఫెక్షన్ వచ్చి బాలికలకు ఓవర్ బ్లీడింగ్ అవ్వడంతో పాటు పలు వ్యాధులు బారిన పడుతూ రక్తహీనతకు గురవుతున్నారని అన్నారు. అలా జరగకుండా ఉండాలంటే కచ్చితంగా కిశోర బాలికలు బూత్ క్రమం ఆరోగ్యం పరిశుభ్రతను పాటించి వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అంతేకాకుండా తల్లులు కూడా పరిశుభ్రతను పాటించి వారి పిల్లల్లో ఐరన్ లోపం ఉన్నట్లయితే అటువంటి సమయాలలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం వద్దనుండి ఐరన్ మాత్రలను తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రక్తహీనత లోపం ఉన్నవారు ఆకుకూరలు, పాలు, పండ్లు తీసుకుంటూ బెల్లంతో తయారుచేసిన పోషక పదార్థాలను తీసుకున్నట్లయితే రక్తహీనతను అరికట్ట వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మరియు మహిళలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# 15 మద్యం సీసాలు సీజ్, ఇద్దరు అరెస్టు

### ఎస్ ఐ పి నారాయణ రావు




**పాచిపెంట, మే 29, మేజర్‌న్యూస్:** అక్రమంగా 15 మద్యం సీసాలు తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై పి నారాయణ రావు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఎస్సై పి నారాయణ రావు మరియు వారి సిబ్బందితో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు లో ఒరిస్సా రాష్ట్రం నుండి ఒడిస్సా మద్యం సీసాలును ఏ పి 35 ఎల్ 8588 ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తుండగా గుమ్మడి గూడ పంచాయతీకి సంబంధించిన ఆడారి వలస గ్రామానికి చెందిన జన్ని శ్రీను, జన్ని సోమయ్య అను ఇద్దరు వ్యక్తుల వద్దనుండి 12 కింగ్ ఫిషర్ బీరులను, మూడు మ్యాన్షన్ హౌస్ ఫుల్ సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ఆ ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ ఐ పి నారాయణ రావు తెలిపారు.

## జూన్ 2న ఓమ్మలి మోదకొండమ్మ పండగ



**మాడుగుల, మే 29, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం ఓమ్మలి గ్రామంలో జూన్ 2వ తేదీన శ్రీమోదకొండమ్మ పండుగను నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ ఉగ్గిన వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రోజు ఉదయం 7 గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం నేలవేషాలు తప్పెడు గుళ్ళు కోలాటాలు, చిటికెల భజనలు వంటి కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ అమ్మవారి పండును విజయవంతం చేయాలని కోరారు.

## చింతలూరులో పూరిపాక దగ్ధం



**మాడుగుల, మే 29, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం చింతలూరు గ్రామంలో బుధవారం పెంటకోట అప్పారావుకు చెందిన పూరిపాక ఎలక్ట్రికల్ వైరింగ్ కారణంగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న రేషన్, ఆధార్ కార్డులు, ఇన్వేర్టర్, ఫ్రిజ్, డిగ్రీ, ఇంటర్ సర్టిఫికేట్లు, పాసు పుస్తకాలు కాలిపోయాయి. ఈ సంఘటన విషయం తెలుసుకున్న అగ్నిమాపక అధికారి వి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది మంటలను అదుపు చేశారు.

## ఖైదీలలో సత్ప్రవర్తన కలిగించాలి

- నాణ్యమైన భోజనాలను అందించాలి
- సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ




**బొబ్బిలి, మే 29, మేజర్‌న్యూస్:** అవగాహన లోపం కారణంగా చిన్న చిన్న తప్పులు చేసి జైలుకు వచ్చిన వారు ఉన్నారని బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ తెలిపారు. ఈ మేరకు బుధవారం బొబ్బిలి సబ్ జైలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖైదీల లో సత్ప్రవర్తన కలిగించాలని, నేరాలు పట్ల కలిగే నష్టం పై సంభందించిన జైలు అధికారులు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని కోరారు.అలాగే ఖైదీల కు నాణ్యమైన భోజనాలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు పాల్గొన్నారు.

### వచ్చే మూడు రోజులు

## ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్



**పార్వతీపురం, మే 29, మేజర్‌న్యూస్:** జిల్లాలో వచ్చే మూడు రోజులు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. జిల్లాలో దోమల వ్యాప్తి నివారణకు విధిగా అన్ని గ్రామాల్లో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. దోమల వ్యాప్తి నివారణలో భాగంగా లార్వా వ్యాప్తి జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, జిల్లా మలేరియా అధికారికి ఆదేశాలు జారీ చేశారు. మలేరియా అధికారి సమన్వయంతో దోమల నివారణ మందులు వినియోగించి దోమల వ్యాప్తి జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాలపై దృష్టి సారించాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండరాదని ఆయన పేర్కొన్నారు. దోమల నివారణలో భాగంగా ఆయిల్ బాల్ లు, ఇతర కీటక నాశని పదార్థాలు ఉపయోగించాలని ఆయన అన్నారు. తాగు నీటి సరఫరా పైపుల పరిస్థితి తనిఖీ చేయాలని, తాగు నీరు కలుషితం కాకుండా చూడాలని ఆయన ఆదేశించారు. తుప్పలు తొలగించాలని, బ్లీచింగ్ వేయాలని, అన్ని ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఎవ్వరూ బహిరంగ మలవిసర్జన చేయకుండా గ్రామ స్థాయిలో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అందరూ మరుగుదొడ్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ యుద్ధప్రాతిపదికన నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. దోమల నివారణ చర్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ఎక్కడా ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని, ప్రజారోగ్యానికి ఇది అత్యావస్యమని చెప్పారు. కాలువల్లో పూడికలు తొలగించడం, ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. బావులు, కొలాయిలు, బోరుల వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఇకపై వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇప్పటి నుండే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ మండలాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఏంటి లార్వా స్ప్రేయింగ్ ను టికెజమ్ము గ్రామ పంచాయతీలో టికెజమ్ము, పెదదోడజ, గోర్లి, గోర్లివలస తదితర గ్రామాల్లోనూ, మావుడి గ్రామపంచాయతీ పరిధిలోని మధుర పురిగానివలస గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. తాగు నీటి బావులలో క్లోరినేషన్ చేపట్టారు. పూడికలు తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టి, దోమల వ్యాప్తి నివారణ చర్యలు తీసుకున్నారు. జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పంచాయతీ, మలేరియా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## బీచ్‌లో ఆత్మహత్యకు పాల్పడిన మహిళను కాపాడిన లైఫ్ గార్డ్స్



**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-2 పరిధిలో ఆర్థిక సమస్యల కారణంగా తన చంటి బిడ్డతో సహా జోడుగుళ్ళపాలెం బీచ్ లో దూకిన మహిళలను జీవీఎంసీ లైఫ్ గార్డ్ జి.అప్పలరాజు కాపాడారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జోడుగుళ్ళ పాలెంలో బీచ్ లో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎన్.దుర్గాభవాని వయసు 27 సంవత్సరాలు గల మహిళ తన పది నెలల చంటి బిడ్డతో సహా బీచ్ లో దూకి ఆత్మహత్య చేసుకుంటున్న ఆమెను, నిత్యం నిఘాలో ఉంటూ విధులు నిర్వహిస్తున్న జీవీఎంసీ లైఫ్ గార్డ్ రక్షించారని అదనపు కమిషనర్ తెలిపారు. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, మద్యం సేవించి చాలామంది బీచ్‌లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఎటువంటి సమస్యలైనా ధైర్యంగా ఎదుర్కోవాలని, ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదని ఆయన హితవు పలికారు.

## పైడి కృష్ణారావు మాస్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కె కె రాజు




**అక్కయ్యపాలెం, మే 29, మేజర్‌న్యూస్:** ఇటీవల మరణించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 50 వార్డు సీనియర్ నాయకులు, జే సి ఎస్ మండల అధ్యక్షులు పైడి కృష్ణారావు మాస్టారు కుటుంబ సభ్యులను ఈ రోజు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కలిసి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని కె కె రాజు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వూషూ జిల్లాస్థాయి పోటీలలో 14 మంది ఎంపిక



**నర్సీపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి బాలికల సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో వూషూ ఎంపిక పోటీలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ పోటీలలో 37 మంది బాలికలు పాల్గొనగా 14 మంది ఎంపికైనట్లు సీనియర్ కోచ్ యర్రా శేఖర్ తెలిపారు. ఎంపికైన 14 మంది క్రీడాకారులను కర్ణాటకలో జరిగే సౌత్ జోన్ నేషనల్ పోటీలకు అర్హత సాధించారన్నారు. 27 కిలోల నుండి 66 కిలోల విభాగాలలో జరిగిన ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా ఎన్ ఐ ఎస్ కోచ్ వేపాడ ప్రియాంక వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు అల్లాడ సురేష్, హరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పంచాద హరినాథ్ పాల్గొనగా, కార్యక్రమంలో నింజాస్ అకాడమీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వెలగా నారాయణరావు, వెలగా జగన్నాథ్, పి శ్రీనివాస్, సూరెడ్డి అప్పలనాయుడు, శావ్ కోచ్ అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 వరకు పాలీసెట్ ధ్రువపత్రాల పరిశీలన



**నర్సీపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** సోమవారం ప్రారంభమైన పాలీసెట్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ జూన్ మూడో తేదీ వరకు కొనసాగుతుందని నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి వి రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఒకటో ర్యాంకు నుండి 12వేలు ర్యాంకు వరకు ధ్రువపత్రాల పరిశీలనకు 58 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. మంగళవారం 12001 ర్యాంక్ నుండి 27 వేలు ర్యాంక్ వరకు 102 మంది, బుధవారం 27001 ర్యాంక్ నుండి 43 వేలు ర్యాంకు వరకు పాలీసెట్ అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలన చేశామన్నారు. ఈ ప్రక్రియ జూన్ మూడవ తేదీ వరకు కొనసాగుతుందని, ఈనెల 31, జూన్ 2, 4 తేదీలలో ఆప్షన్ల ప్రక్రియ ఉంటుందన్నారు. జూన్ 5వ తేదీన ఆప్షన్ల మార్పు, ఏడవ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధ్రువపత్రాల ముఖ్య పరిశీల నాధికారి వి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో మైనర్ యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

### ఆర్టీసీ ఔట్సోర్సింగ్ డ్రైవర్ అరెస్టు



**నర్సీపట్నం అర్బన్, మే 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గంలో పదవ తరగతి ఇంటర్ డిగ్రీ చదువుతున్న మైనర్ బాలికలు దారుణంగా మోసపోతున్నారు. కొంతమంది యువత మైనర్ బాలికలను తమ మాయ మాటలతో వలలో వేసుకొని ప్రేమ పేరుతో వంచన చేసి మోసగించి వదిలేస్తున్నారు. చట్టపరమైన ఎన్నో కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పోలీసు వారు కళాశాలలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నప్పటికీ యువతులు అడ్డగోలుగా మోసపోతున్నారు ప్రేమ పేరుతో వలలో చిక్కుకుంటున్నారు దీనితో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న కుమార్తెలు వలన తల్లిదండ్రులు మనోవేదనతో ఆవేదన చెందుతున్నారు. ఇటీవల నాతవరం కు చెందిన యువతని ప్రేమించా నంటూ నమ్మించి పెళ్లికి మొహం చాటేసిన ఆర్టీసీ అవుట్సోర్సింగ్ డ్రైవర్ రాంబా బుపై కేసు నమోదు చేసినట్లు నర్సీపట్నం టౌన్ సీఐ కాంతి కుమార్ తెలిపారు. పాములవాకకి చెందిన రాంబాబు . నాతవరం గ్రామానికి చెందిన ఓ యువతి డిగ్రీ చదువుతుంది. ప్రేమిస్తున్నా నంటూ రాంబాబు ఆమెతో కలిసి రామాయణం సాగించి గర్భవతిని చేసి. పెళ్లి చేసుకోమంటే చేసుకోవడానికి నిరాకరించడంతో బాధిత యువతి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు పరిశీలించిన పోలీసు లు రాంబాబుపై కేసు నమోదు చేసినట్లు సీఐ కాంతి కుమార్ తెలిపారు.

## నేడు జోన్ 2 ,3లోని పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం

**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ తాగునీటి విభాగం నగర పరిధిలోని టీఎస్సార్ ప్రాంగణంలోని కొమ్మాది పంపుహౌస్ కు సంబంధించి పంపుసెట్టు మరమ్మత్తులు కారణంగా జోన్ 2, 3లలో పలు ప్రాంతాలకు మే 30 (గురువారం) తేదీన తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్.రవి పత్రికా ప్రకటన ద్వారా బుధవారం తెలియజేశారు. రెండవ జోన్ పరిధిలోని చినగదిలి, పెదగదిలి, సూర్యతేజ నగర్, గాంధీనగర్, బాలాజీ నగర్, ఆదర్శనగర్, హనుమంతవాక, 10 వ వార్డు సంబంధించి అన్ని ప్రాంతాలకు, అలాగే 3వ జోన్ పరిధిలో చిన్న వాల్తేర్, పెద్ద వాల్తేర్, ఆదర్శనగర్ ఎంవిపి సెక్టర్ 8, 11 మొదలగు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని పర్యవేక్షక ఇంజనీరు తెలియజేశారు. కావున ప్రజలకు తాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ, జీవీఎంసీ మంచినీ టి సరఫరా విభాగం వారికి నగర ప్రజలు సహకరించవలసిందిగా కమిషనర్ వారి తరపున కోరుచున్నామని, అత్యవసరం అయిన ప్రదేశాలలో నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ

### శిక్షణ సదస్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి ప్రతినిధి, మే 29, మేజర్‌న్యూస్:** ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని, అందుకు అధికారులందరూ సమాయత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పేర్కొన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది ప్రతి అంశంపైనా క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలని, సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జూన్ 4వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం నిర్వహించిన శిక్షణ సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పలు అంశాలపై సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభానికి 5 రోజులే గడువు ఉందని, ఓట్ల లెక్కింపు విధానంలో అనుసరించాల్సిన విధి విధానాలపై మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. శిక్షణ దశలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని, సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లకు లెక్కింపు ప్రక్రియ గురించి, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అక్కడ అనుసరించే విధానాలు, సంప్రదాయాల గురించి సూక్ష్మంగా వివరించాలని చెప్పారు. ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా ఆర్వోలు అప్రమత్తంగా ఉండాలని, సమయ స్ఫూర్తితో వ్యవహరించి పరిస్థితిని చక్కదిద్దాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి పారదర్శక విధానంలో, పూర్తి స్థాయి పర్యవేక్షణలో జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు సమయంలో బెల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారని, ఏమైనా అనుకోని విధంగా సాంకేతిక సమస్యలు వస్తే కంగారు పడొద్దని వారి సహాయం తీసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్, ఇ టి పి బి ఎమ్ ఎస్ లెక్కింపు సమయంలో సంయమనం పాటించాలని, అత్యంత జాగ్రత్తగా ఉండాలని చిన్నపాటి తప్పిదాలు కూడా జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓట్ల లెక్కింపులో అనుసరించాల్సిన విధానాలపై, పద్ధతులపై క్షుణ్ణంగా వివరించారు. నివేదికలు తయారీలో, ఫలితాల వెల్లడిలో అనుసరించాల్సిన పద్ధతులపై వివరించారు. ఈ క్రమంలో అధికారుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్ సూపర్ వైజర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆటో ఎక్కించాడు - ఉంగరం కాజేసాడు

### విజయనగరం వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు



**విజయనగరం క్రైమ్, మే 29, మేజర్‌న్యూస్:** విజయనగరం వన్ టౌన్ పి.ఎస్. పరిధిలో మే 29న కోల్ల బుచ్చయ్య చౌదరి అనే వ్యక్తి పట్టణంలోని చల్లపేట గ్రామం వద్ద నుండి నడుచుకొంటూ వెళ్తుండగా ఒక ఆటో డ్రైవర్ అతనిని ఆటోలో ఎక్కించుకొని, ఒక నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లిన తరువాత, అతని చేతికి ఉన్న ఉంగరం, జేబులోగల రూ.1500/- ల నగదు బలవంతంగా తీసుకొని వెళ్ళిపోయినట్లుగా ఈ రోజు మే 29న ఫిర్యాదు చెయ్యగా, కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ రోజు దర్యాప్తు ప్రారంభించిన క్రైం ఎస్సై తారకేశ్వరరావు మరియు వన్ టౌన్ క్రైం పోలీసులు ఆటో నంబరు ఆధారంగా నేరంకు పాల్పడిన వాడిని పాత నేరస్తుడు అయిన గజపతినగరం మండలం మధుపాడ గ్రామానికి చెందిన తాడ్డి రవి అనే ఆటో డ్రైవర్ గా గుర్తించారు. సదరు ఆటో డ్రైవర్ తాడ్డి రవిని పట్టణంలోని కలెక్టరాఫీసు జంక్షన్ వద్ద అరెస్టు చేసి, అతని వద్ద నుండి ఉంగరాన్ని రికవరీ చేసి, రిమాండుకు తరలించామని సిఐ బి.వెంకటరావు తెలిపారు. గతంలో కూడా ఇదే తరహాలో వన్ టౌన్ పీఎస్ పరిధిలో తాడ్డి రవి నేరంకు పాల్పడినట్లు గా సిఐ తెలిపారు. కేసును గంటల వ్యవధిలోనే ఛేదించిన క్రైమ్ బృందాన్ని సిఐ బి.వెంకటరావు అభినందించారు.

## గిడ్డంగి గోడౌన్ వద్ద హమాలీలు ఆందోళన



**ఆనందపురం, మే 28, మేజర్‌న్యూస్:** అనందపురం మండలం గంభీరం పౌర సరఫరాల గిడ్డంగి గోడౌన్ వద్ద బుధవారం హమాలీలు ఆందోళన కార్యక్రమం చేపట్టారు . గంభీరం పౌరసరఫరాల గిడ్డంగి గోడౌన్ వద్ద సుమారు 16 మంది హమాలీ లు విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో 105 డిపోల రేషన్ సరుకులను ఇక్కడ ఏగుమతులు దిగుమతులు చేస్తుండేవారు ఇటీవల కాలంలో ఈ డిపోలో 105 డిపోలకు గాను ఆరు డిపోలను పద్మనాభం పెందుర్తి 1 మర్రిపాలెం 1 బదిలీ సేసి,మర్రిపాలెం పరిధిలో ఉన్న 25 డిపోలను గంభీరం గిడ్డం. గుడానికి బదిలీ చేస్తూ అధికారులు జీవోను విడుదల చేశారు తమ గిడ్డంగుల నుండి 8 డిపోలు సరుకు పలుచోట్లకు వెళ్లిపోయిన తమ గిడ్డంగికి మర్రిపాలెం నుండి 25 డిపోల సరుకును వస్తుందని హమీలీలు ఆనందం వ్యక్తం చేశారు అయితే అధికారులు , రాజకీయ నాయకులు వ్యక్తిగత స్వార్థాల కోసం ఈ నెల 25న అకస్మాత్తుగా మర్రిపాలెం గిడ్డంగి కళాశీలు యూనియన్ నాయకులు కోర్టులో కేసు వేసి మర్రిపాలెం తాలూక 25 డిపో సరుకును గంభీరం వచ్చి ఎగుమతులు దిగుమతులు చేయవచ్చునని ఉత్తర్వ లు ఇవ్వడంతో ఆనందపురం హమాలీలు అవాక్కయ్యారు అకస్మాత్తుగా పంపించిన నోటీస్ తో బుధవారం మర్రిపాలెం నుండి కొంతమంది కళాశీలు గంభీరం చేరుకొని లోడింగ్ అన్లోడింగ్ పనులు చేయడంతో ఆనందపురం గిడ్డంగు కళాసిల్ అడ్డుపడుతూ తమ పరిధిలోకి వచ్చి ఎగుమతులు దిగుమతులు చేయడం ఏమిటని నిలదీశారు దీంతో సివిల్ సప్లై డిఎం ఐ రాజేశ్వరి ఈనెల 25న మర్రిపాలెం డిపో కళాశీలు న్యాయస్థానం ఆశ్రయించి నోటీస్ తీసుకొచ్చారని దీనిని అమలు చేయాలని మీరు అడ్డు చెప్పరాదని కళాశీలను బెదిరించారు

ఈ మేరకు ఈ మేరకు పోలీసులను రప్పించి అక్రమంగా ఎగుమతి దిగుమతులు జరిపినట్లు కళాసిలు ఆరోపించారు అకస్మాత్తుగా తీసుకొచ్చిన నోటీసులు అధికారులు స్వార్థం తో కూడుకున్నదని తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇటువంటి పనులకు పూను కోవడం సరైనది కాదని కళాశీ లు అధికారులను నిలదీశారు దీంతో డిఎం రాజేశ్వరి పోలీసులను ఆశ్రయించి బలవంతంగా దిగుమతులు చేపట్టారు ఈ మేరకు హమాలీల మేస్త్రి పోతురాజు మాట్లాడుతూ తమ పరిధిలోని గిడ్డంగ్ లోఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు పనులు చేయడం సరికాదని ఇది అధికారుల నిర్లక్ష్యం, స్వార్థం వలన ఇక్కడ పనులు జరుపుతున్నారని.

## భూదందా ఆరోపణలపై సమాధానం చెప్పరా?

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ పాలనను గాడిలో పెట్టి అటు ప్రజలకు ఇటు ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య వారధిలా పనిచేసే ముఖ్య కార్యదర్శిపై అవినీతి ఆరోపణలు వస్తే వాటిపై స్పందించకపోవడం దేనికి సంకేతమని చీఫ్ సెక్రటరీని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ప్రశ్నించారు. చీఫ్ సెక్రటరీపై వస్తున్న భూదందా ఆరోపణలపై గంటా నూకరాజు స్పందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏకైక చీఫ్ సెక్రటరీగా చిరస్థాయిగా మీపేరు సువర్ణ అక్షరాలతో లెకించబడుతుందని అన్నారు. దళితులకు కేటాయించిన వేలకోట్ల రూపాయలు విలువచేసే అసైన్డ్ భూములను బలవంతపు రిజిస్ట్రేషన్లు చేయించి రాష్ట్రానికి చెరగని మచ్చ తీసుకువచ్చారని అన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడవలసిన మీరే ఇలా అవినీతి ఆరోపణలు, భూదందాల కుంబకోణాలతో పాలనాపరమైన విమర్శలు ఎదుర్కొంటే ఎలా అని అన్నారు. అదీకాకుండా వీటిపై స్పందించకపోవడం దారుణమని అన్నారు. దళితులకు అండగా ఉండ వలసిన అసైన్డ్ భూములను ముందే రాయించుకొని, తరువాత మీ పలుకుబడితో జిఓ నెంబర్ 596 ను రిలీజ్ చేయడం అంబేద్కర్ స్ఫూర్తికి, ఆశయాలకు విరుద్ధం అని అన్నారు. అదీకూడా ఐఏఎస్ ల కనుసన్నల్లో కుంభకోణం జరగడం రాష్ట్ర చరిత్రకే మాయని మచ్చ అని అన్నారు. దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములకు సంబందించిన జిఓ నెంబర్ 596 ను వెంటనే రద్దు చేయాలని, ఎవరిమీద అయితే ఆరోపణలు ఉన్నాయో వారిపై సిబిఐ దర్యాప్తు చేసి రాజ్యాంగ విలువలను గౌరవించి, కాపాడాలని గంటా నూకరాజు డిమాండ్ చేసారు.

## చిట్టివలసలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



**భీమునిపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధి చిట్టివలస గ్రామంలో బైరెడ్ల రాంబాబు అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే ఫిర్యాదు మేరకు, దాడులు నిర్వహించి అతని వద్దనుండి 12 మద్యం సీసాలను (12 నిప్ బాటిల్స్ .180 ఎమ్. ఎల్.) స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కితరలిం చడమైనట్లు సి. ఐ., సబ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్, భీమునిపట్నం తెలిపారు.

## పరగడుపున అల్లం రసం తాగితే ఎన్నో లాభాలు



**పలాస/మందస, మే 29, మేజర్‌న్యూస్:** ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు మహా పండితులు పరగడుపున అల్లం రసం తాగితే ఎన్నో లాభాలు ఉన్నాయ అల్లం జీర్ణక్రియ ఆరోగ్యానికి ఒక వరం. ఎందుకంటే ఇది జీర్ణ సమస్యలను తగ్గించే లక్షణాలను కలిగి ఉంది, అజీర్ణం మరియు ఉబ్బరంతో బాధపడుతున్న వ్యక్తులకు అల్లం ఒక ప్రభావవంతమైన నివారణగా చేస్తుంది. ఖాళీ కడుపుతో అల్లం రసం తాగడం వల్ల కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. గుండె సంబంధిత సమ స్యల నుంచి అల్లం రక్షిస్తుంది. క్రమం తప్పకుండా అల్లం రసం తీసుకోవడం వల్ల శరీరానికి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది సీజనల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది.

## గ్రంథాలయంలో స్కిప్పింగ్ పోటీలు



**డుంబ్రిగుడ, మే 29, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం గ్రంథాలయాల ఆధ్వర్యంలో వేసవిలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు స్కిప్పింగ్ పోటీలను నిర్వహించారు. సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో విద్యార్థులు బయటికి వెళ్లకుండా ఉండేందుకు ప్రభుత్వం విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిని సునీత కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ రిలయన్స్ పర్సనల్ యాక్సిడెంట్ 360షీల్డ్ ను ప్రవేశపెట్టింది

### మీకు, మీ కుటుంబానికి సమగ్ర ఆల్-రౌండ్ రక్షణ

**విశాఖపట్నం, మే 29, మేజర్‌న్యూస్:** ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ ఇప్పుడు తన తాజా ఉత్పత్తి, వ్యక్తులు మరియు కుటుంబాలకు అసమానమైన రక్షణను అందించుటకు రూపొందించబడిన ఒక వ్యక్తిగత యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, రిలయన్స్ పర్సనల్ యాక్సిడెంట్ 360షీల్డ్ ను ప్రకటించుటకు గర్విస్తోంది. ఈ ప్రత్యేక రక్షణ కవర్ మిమ్మల్ని మరియు మీ ప్రియమైన వారిని కేవలం వ్యక్తిగత ప్రమాదాల ప్రభావము నుండే కాకుండా, ఒక ప్రమాదము యొక్క అనంతర షాక్ గా ఉత్పన్నము అయ్యే ప్రభావము నుండి కూడా రక్షిస్తుంది. ఈ పాలసీ భారతదేశము, ప్రపంచవ్యాప్తంగా, ప్రభావము యొక్క అన్ని గణనీయంగా అంశాలలో 360-డిగ్రీల రక్షణను అందించుట లక్ష్యంగా రూపొందించబడింది. ఈ ప్రత్యేక పాలసీ సంప్రదాయిక ప్రమాదవశాత్తు కలిగే వైకల్యము లేదా డెత్ కవరేజ్, అనంతర ప్రమాణాలు మరియు సంబంధిత ఖర్చులను ప్రస్తావించడం కంటే ఎక్కువగా అందిస్తుంది. ప్రమాదాలు అనేవి క్షణాలలో జీవితాలను తలక్రిందులు చేయగలవు, అవి కేవలం శారీరిక హాని చేయడమే కాకుండా గణనీయమైన ఆర్థిక ఒత్తిడి కూడా కలిగిస్తాయి. హాస్పిటలైజేషన్ ఖర్చుల నుండి అవుట్-పేషెంట్ ఖర్చుల వరకు, ఇల్లు, వాహనము, విద్యా ఋణము వంటి వ్యక్తిగత, ఆర్థిక బాధ్యతల నుండి న్యాయ సహాయము కొరకు ఏర్పాటు చేసుకోవడం వరకు, మరెన్నో కవర్ చేయడము వరకు ఈ పాలసీ ఇన్సూర్డ్, వారి కుటుంబానికి అవసర సమయములో సంపూర్ణ సహకారాన్ని అందిస్తుంది. వివిధ ప్రమాద-సంబంధిత ఆకస్మిత పరిస్థితులకు ఆల్-ఇన్-వన్ కవరేజ్ ఉండేలాగా ఈ సమగ్రమైన పాలసీ నిర్ధారిస్తుంది. అదనంగా, ఇందులో విస్తృతమైన రక్షణను అందించుటకు ప్రయోజనాలను మరియు నష్టపరిహార లక్షణాలను కలిసి ఉంటాయి. ఈ ఉత్పత్తి ప్రారంభం గురించి మాట్లాడుతూ, రాకేష్ జైన్, సీఈఓ, రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్, ఇలా పేర్కొంటూ తన అభిప్రాయాలను వ్యక్తపరచారు,“తోటి భారత పౌరులు మరియు వారి కుటుంబాలు అనుకోని సంఘటనల నుండి రక్షించబడ్డారని నిర్ధారించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఆవశ్యక కవరేజెస్ మాత్రమే కాకుండా, అత్యవసర సమయాలలో సమగ్ర సహకారము కూడా అందించడము కొరకు రిలయన్స్ పర్సనల్ యాక్సిడెంట్ 360షీల్డ్ రూపొందించబడింది. ధృఢమైన ఋణము. ఈఎంఐ రక్షణతో ఈ ప్లాన్ ఆర్థిక భారము నుండి ఉపశమనం కలిగిస్తుంది, తద్వారా ప్రభావిత కుటుంబాలు ఆర్థిక ఒత్తిడికి లోనవ్వకుండా తమ సంక్షేమము పై దృష్టి కేంద్రీకరించుటకు అనుమతిస్తుంది. అదనంగా, ఈ పాలసీ ప్రపంచ వ్యాప్త ప్రయాణ సంరక్షణను అందిస్తుంది మరియు వ్యక్తిగత ప్రమాదాలకు ప్రపంచవ్యాప్త కవరేజ్ ను నిర్ధారిస్తుంది. ట్రామా కౌన్సెలింగ్, పునర్నిర్మాణాత్మక శస్త్రచికిత్స మరియు ప్రత్యేక పరిస్థితుల కొరకు పెరిగిన కవరేజ్?ల వంటి వాటిని ఏకీకృతం చేయడం ద్వారా, మేము 360-డిగ్రీల షీల్డ్ గా ఉండే వాగ్దానాన్ని నిలబెట్టుకునే ఒక పాలసీని రూపొందించాము.” ఈ ప్లాన్ అడ్వెంచర్ స్పోర్ట్స్ కవరేజ్, మొత్తం మరియు పాక్షిక వైకల్య ప్రయోజనాలు మరియు ప్రమాద సంబంధ హాస్పిటలైజేషన్ పరిమితి యొక్క అపరిమిత పునఃస్థాపన వంటి విలువైన యాడ్-ఆన్స్ అందించడం ద్వారా 360-డిగ్రీల షీల్డ్ ను అందించే వాగ్దానాన్ని నిలబెట్టుకుంటుంది. కోమా, గర్భస్రావము మరియు ఎయిర్ అంబులెన్స్ సర్వీసెస్ లతో సహా ప్రత్యేక పరిస్థితుల కొరకు పెరిగిన కవర్స్, సమగ్ర సంరక్షణకు మా నిబద్ధతను మరింత పెంచుతుంది. రూ. 5 లక్షల నుండి రూ. 25 కోట్ల వరకు ఉండే కవరేజ్ ఎంపికలతో, ఎవరైనా తమ అవసరాల కొరకు ఖచ్చితంగా సరిపోయేదానిని ఎంచుకోవచ్చు. అదనంగా,ఈ ప్లాన్ ట్రామా కౌన్సెలింగ్ కొరకు (రూ. 10,000 ప్రతి సెషన్ కు) మరియు పునర్నిర్మాణాత్మక శస్త్రచికిత్స (రూ. 10 లక్షల వరకు) కవరేజ్ ను అందిస్తుంది, తద్వారా ఈ పాలసీ కింద పాలసీదారులు నిజంగా రక్షించబడతారు అని నిర్ధారిస్తుంది. అంతేకాకుండా, ఒక వ్యక్తిగత యక్సిడెంట్ పాలసీని నిర్వహించడం ఆరోగ్య బీమాపై మీ నో-క్లెయిమ్ బోనస్ ను నిలిపి ఉంచుకొనుటలో సహాయపడుతుంది.

## గ్రంధాలయంలో కొనసాగిన వేసవి శిక్షణ శిబిరం




**గొలుగొండ, మే 29, మేజర్‌న్యూస్:** గ్రంధాలయాలను విద్యార్ధులు సద్వినియోగం చేసుకోవాలని గొలుగొండ శాఖా గ్రంధాలయాధికారి రాజుబాబు అన్నారు. బుధవారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, మ్యూజికల్ చైర్ వంటి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్ధులు ఉత్సాహంగా పాల్గన్నారు. రాజుబాబు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాల ద్వారా విద్యార్ధులకు విజ్ఞానం పెరుగుతుందన్నారు.

## ఆర్ఎంపీ క్లినిక్‌లను తనికీ చేసిన వైద్యాధికారి



**గొలుగొండ, మే 29, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏఎల్ పురంలో గల ఆర్ఎంపి క్లినిక్ కేంద్రాలను బుధవారం కృష్ణదేవిపేట పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ హరిప్రవీణ్ తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. శిక్షణ పొందిన మేరకే వైద్యం అందించాలని సూచనలు చేసి నోటీసులు జారీ చేశారు. సుమారు 12 మంది ఆర్ఎంపి వైద్యులకు నోటీసులు అందజేశారు. తమ పరిధికి మించివైద్య సేవలు అందించకూడదని, ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

### తూటిపాలలో మధ్యాహ్న భోజన
## తయారీ వీడియోలు ప్రదర్శన



**మాకవరపాలెం, మే 29, మేజర్‌న్యూస్:** తూటిపాల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మధ్యాహ్న భోజనం తయారీపై వీడియోలను ప్రదర్శించారు. భోజన తయారీపై ప్రభుత్వం అధికారికంగా వీడియోలను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఐఎప్పీ ప్యానెల్ ద్వారా బుధవారం హెచ్ఎం కోసూరు రాము అవగాహన కల్పించారు. సోమవారం నుంచి శనివారం వరకు సంబంధించిన ఆరు వీడియోలు ఏ ఐటమ్‌ని ఏ విధంగా తయారు చేయాలి, వాటిలోని పోషక విలువలను వివరించారు.

## సంబరాలకు అనుమతి లేదు
### బీ డిఎస్పీ ఆర్ గోవిందరావు



**నెల్లిమర్ల, మే 29, మేజర్‌న్యూస్:** సారిపల్లి గ్రామంను డీఎస్పీ, ఆర్ గోవింద్ రావు,సిఐ ,బి.వి వెంకటేశ్వరరావు సందర్శించారు ఎలక్షన్లో ఎటువంటి గొడవలు లేకుండా గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రశాంతంగా ఓటింగ్ కు సహకరించినందుకు ఆ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు జూన్ 4న కౌంటింగ్ రోజున విజయోత్సవాలకు అనుమతి లేదని డీఎస్పీ ,సిఐ.తెలియజేశారు శాంతి భద్రతలను కాపాడాలని బాణసంజాలకు ,కేక్ కటింగ్ లకు అనుమతి లేదని తెలియజేస్తూ గ్రామం లో ఏటువంటి అల్లర్లకు పాల్పడిన ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తూ.ఆ గ్రామ పెద్దల సమక్షంలో డిఎస్పి , ఆర్ గోవింద్ రావు,సిఐ వెంకటేశ్వరరావు ప్రజలకు పెద్దలకు తెలియజేసినట్టు నెల్లిమర్ల ఎస్సై రామ్ గణేష్ తెలియజేశారు.

## ప్రభుత్వస్థలం అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



**నెల్లిమర్ల, మే 29, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ స్థలం అక్రమాల పై చర్యలు తీసుకోవాలని 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్, అలబాని వీధి వాసులు కోరారు. మంగళ వారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ నగర పంచాయితీ పరిది అల బాని వీధి సర్వే నంబర్ 312లో రాస్తా లో అదే విధికి చెందిన పి. కిరణ్ అనుచరులు పి. శ్రీని వాస రావు, కె. కన్నం నాయుడు, జి. రామ కృష్ణ అనే వారు జె సి బి తో గోతులు తవ్వి మధ్యలో పూరి పాక వేసి ఆక్రమించు కున్నారని తెలిపారు. అలాగే రాస్తా కప్పి వేయడం వల్ల అలబాని వీధి వాసులు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి అక్రమాలు తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఘనంగా పెద్ద
## పైడితల్లమ్మ అమ్మవారి పండుగ



**కే కోటపాడు, మే 29, మేజర్‌న్యూస్:** మండలంలోని మేజర్ పంచాయితీ చౌడువాడ గ్రామ ఇలవేల్పు శ్రీ పెద్ద పైడిమాంబ అమ్మవారి పండగ మంగళవారం రాత్రి వైభవంగా జరిగింది. గ్రామంలోని అమ్మవారి గుడి వద్ద ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు రథంపై ఆనవాయితీ ప్రకారం గ్రామానికి చెందిన 5గురు కూర్చునగా భక్తులు దేవాలయం వరకు లాగారు. గ్రామం అంతా విద్యుత్ తోరణాలతో సుందరంగా అలంకరించారు. గ్రామంలోని ప్రతి ఇల్లు బంధుమిత్రులతో కలకల్లాడింది సురభి నాటకాలు ఆకట్టుకున్నాయి.

## లోక్ అదాలత్‌తో ఎక్కువ కేసులు పరిష్కారం చేయాలి



**శ్రీకాకుళం, మే 29, మేజర్‌న్యూస్:** జూన్ నెల 29వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాలతో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ చేయాలి జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా నేడు జిల్లా కోర్టులోని కాన్ఫరెన్స్ హాల్లో జూన్ నెల 29వ తారీకున జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజి చేయమని పోలీసు అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను న్యాయాధికారులను సమావేశం నిర్వహించి కోరారు ఈ సమావేశంలో జడ్జిగారు మాట్లాడుతూ మార్చి నెల 16వ తారీకు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసు సిబ్బంది ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ చేశారని అదే స్ఫూర్తితో జూన్ 29వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కూడా ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ చేయడానికి కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా జడ్జిగారు మాట్లాడుతూ పోలీసులు వ్యక్తిగత శ్రద్ధ వహించి ప్రతి కక్షదారునికి లోక్ అదాలత్ లో కేసులు రా జి చేసుకోవడం వల్ల కలిగే లాభాలు వివరించాలని తద్వారా కక్షిదారులు కేసులు రాజీ చేసుకునే సంసిద్ధత కలుగజేయాలని తెలిపారు చిన్న చిన్న రాజీ పడదగ్గ కేసులన్నీ లోక్ అదాలత్ ద్వారా రాజి చేసుకుంటే పోలీసులకు పెద్ద పెద్ద కేసులపై దృష్టి పెట్టె అవకాశం ఉంటుంది కావున సాధ్యమైనంత వరకు చిన్న చిన్న రాజీ పడదగ్గ కేసులన్నీ ఈ జాతీయ లోక్ అదాలత్ వేదికగా రాజకీయాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లాలోని అదనపు జిల్లా న్యాయమూర్తులు పీ భాస్కరరావు మహేంద్ర ఫణికుమార్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ ఆర్ సన్యాసినాయుడు అడిషనల్ ఎస్పీ ఉమామహేశ్వరరావు డిసిఆర్బిసిఐ సోమశేఖర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తంగి శివప్రసాద్ సుశీల ఉషా కిరణ్ పెద్ద సంఖ్యలో పోలీస్ అధికారులు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జానపద సాంస్కృతిక ఉత్సవాలకి గౌరీ నాయుడుకి ఆహ్వానం

**లక్కవరపుకోట, మే 29, మేజర్‌న్యూస్:** మండలంలోని కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీవేత్త, రచయిత, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడుకి జానపద సాంస్కృతిక సంబరాలకి ఆహ్వానం లభించింది. ఈనెల 30వ తారీఖున గుంటూరులో వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గౌరీ నాయుడు తెలిపారు. "జానపద సాహిత్యంలో ప్రజా చైతన్య కళారూపాలు"అనే అంశంపై గౌరీ నాయుడు ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న జానపద గీతాలు ఆలాపన కార్యక్రమంలో జానపద గేయాలు ఆలపిస్తారు. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన నిర్వాహణ కమిటీ ప్రతినిధులు నాగేశ్వరరావు, రమణకు గౌరీ నాయుదు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా గౌరీ నాయుడు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కవులు, రచయితలు, జానపద కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ కళారూపాల ద్వారా సామాజిక చైతన్యానికి తీసుకురావడానికి విశేష కృషి చేస్తున్నారని గౌరీనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమసుందర్ లిటరరీ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు, జానపద కళా కారులు, రచయితలు, కవులు, గ్రామ పెద్దలు గౌరీ నాయుడుకి అభినందనలు తెలిపారు. రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

## ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించండి



**అరకులోయ, మే 29, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. అరకులోయ మండలం, పెదలబుడు మేజర్ పంచాయతీ పరిధిలోని పానిరంగిని గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన మంగళవారం పరిశీలించిన తర్వాత కూలీలతో సంభాషించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి కూలీలకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, కూలీలకు అవసరమైన పనిముట్లు మంజూరు చేయాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కూలీలకు నీడనిచ్చే టెంట్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మజ్జిగ, మంచినీరు వంటివి సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉపాధి పథకం అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి వలసల నివారణను అరికట్టాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్లో ఉపాధి కూలీలకు కోత విధిస్తోందని, కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా లేబర్ యాక్ట్ ను నిర్వీర్యం చేయాలని కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఉపాధి కూలీలు ఒకే తాటిపైకి వచ్చి ఐక్యమత్యంతో సంఘాలను ఏర్పాటు చేసుకొని చట్టాలను కాపాడుకోవాలని ఉమామహేశ్వర రావు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన సంఘం నాయకుడు కిండంగి.రామారావు పాల్గొన్నారు.

## ఆదివాసుల గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం

**అరకులోయ, మే 29, మేజర్‌న్యూస్:** ఆదిమ జాతి గిరిజనులు (పి వి టి జి)నివసించే గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృద్వితేజ్ తెలిపారు. అరకులోయ మండల పరిధిలోని చిట్టం గొందివలస, అడపవలస గ్రామాల్లో జరుగుతున్న విద్యుత్ కనెక్షన్ పనులను ఆయన మంగళవారం స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృద్వితేజ్ మాట్లాడుతూ ఆదిమ జాతి గిరిజనుల (పి వి టి జి )గ్రామాలే కాకుండా ఇతర గిరిజనులు నివాసముండే గ్రామాల్లో కూడ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ గ్రామాలన్నింటిలో త్వరితగతిన విద్యుత్ వెలుగులు నింపాలని తమ శాఖ అధికారులను ఆదేశించినట్టు ఆయన చెప్పారు. నిర్ణీత గడువులోగా తమ కార్యచరణ ప్రణాళిక ప్రకారం విద్యుత్ కనెక్షన్లు ఇస్తామన్నారు. ప్రణాళిక బద్ధంగా గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఇంతవరకు విద్యుత్ సౌకర్యానికి నోచుకోని గిరిజన గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల్లో విద్యుత్ వెలుగులు నింపేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అన్ని గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్టు సిఎండి పృద్వితేజ్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో విశాఖపట్నం ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీరు ఎల్.మహేంద్ర నాథ్, పాడేరు ఏపీ ఈపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీరు ఏవిఎన్ఎం అప్పారావు, అరకులోయ సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మలబార్ గ్రూప్ చేపట్టిన ఆకలి-రహిత ప్రపంచం
## కార్యక్రమాన్ని ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ

**విజయనగరం టౌన్, మే 29, మేజర్‌న్యూస్:** మలబార్ గ్రూప్ చేపట్టిన ఆకలి-రహిత ప్రపంచం అనే కార్యక్రమాన్ని ఈ రోజు మలబార్ గోల్డ్ డైమండ్స్ విజయనగరం స్టోర్ లో అడిషనల్ ఎస్పీ అస్మా పర్వీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం చాలా మంచిదన్నారు. అనంతరం స్టోర్ హెడ్ జుమ్రత్ రెహ్మాన్ మాట్లాడుతూ మలబార్ గ్రూప్ ప్రారంభించి, కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమం ఆకలి- రహిత ప్రపంచం అని ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ నిరుపేదలకు పుష్టికరమైన భోజనాన్ని అందిస్తున్నామన్నారు. ఇకపై ఈ కార్యక్రమం మరింత మంది ప్రజలకు, నగరాలకు విస్తరించబడుతుందన్నారు. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్-2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ప్రారంభించబడిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కింద ప్రస్తుతం 31,000 ఆహార ప్యాకెట్లు ను ఇకపై ఈ సంఖ్యను 51,000 పెంచుతూ పుష్టికరమైన ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడతాయన్నారు. అనంతరం షో రూం మేనేజర్ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ కార్యక్రమం గల్ఫ్ దేశాల్లోని కొన్ని కేంద్రాలతో పాటు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 37 నగరాల్లో అమలు చేయబడుతోందనీ ప్రస్తుత విస్తరణలో భాగంగా, ఈ కార్యక్రమం ఇప్పుడు 16 రాష్ట్రాల్లోని 70 నగరాల్లో చేపట్టబడుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఎంపి అహ్మద్ మాట్లాడుతూ మన





ప్రపంచం నుండి ఆకలిని తరిమివేయడానికి కృషి చేస్తున్న ప్రభుత్వాలు, ఏజెన్సీలకు మద్దతుగా మేము

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో అత్యంత గుర్తింపు పొందిన ఎన్.జి.ఓ 'ధనల్ - దయా రిహాబిలిటేషన్ ట్రస్ట్' సహాయంతో 'హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రామ్' అమలు చేయడం జరుగుతుందన్నారు.మలబార్ గోల్డ్, డైమండ్స్ తో సహా, మలబార్ గ్రూపులోని వివిధ వ్యాపార విభాగాల నుండి వచ్చే లాభాలలో ఐదు శాతాన్ని సామాజిక సేవ మరియు సంక్షేమ కార్యకలాపాల కోసం కేటాయిస్తుందనీ ఇటువంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం ఇప్పటికే 246 కోట్ల రూపాయలను మలబార్ గ్రూప్ ఖర్చు చేసిందన్నారు.

### భూగోళం మీద సమస్త జీవరాశిని
## కాపాడాల్సిన బాధ్యత మానవాళిదే

**మాధవధార, మే 29, మేజర్‌న్యూస్:** భూగోళం మీద సంస్థ జీవరాశిని కాపాడాల్సిన బాధ్యత మానవళిదే అని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి జాయింట్ చీఫ్ ఇంజనీర్ కె.రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం విశాఖలోని మాధవధార లో గల కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమానికి చెందిన గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రచారం " మనభూమి" అనే అంశంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



## నౌపడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవ వేదన

### - కానరాని వైద్యదికారిణులు
### - నౌపడ ఆసుపత్రికి వెళితే అంతా రిఫర్
### - పురిటి నొప్పులు, రక్తశ్రావంతో ఉన్నా పట్టని వైనం
### - 108 వాహనంలో గర్భిణీకి టెక్కలి తరలింపు



**సంతబొమ్మాళి, మే 29, మేజర్‌న్యూస్:** ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని ఉన్నత అధికారులు పదేపదే చెబుతూ ఉంటారు. అయితే అది అమలు జరుగుతుందా అంటే ఆ సంగతి ఆలోచించే వారే కరువు. ఉన్నత అధికారులు చెప్పిన మాటల వరకే పరిమితం తప్ప ఎక్కడ కూడా జరగడంలేదని బహిరంగ విమర్శలు ఉండనే ఉన్నాయి. పలు ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలని జాలి చూపకుండా వాళ్ళని రిఫర్ చేస్తున్నారు. బుధవారం నౌపడ పీహెచ్సీలో జరిగిన సంఘటన అందుకు ఉదాహరణ. దుక్క చిన్నమి అనే గర్భిణి పురిటి నొప్పులతో నౌపడ ప్రభుత్వ ఆసుపత్రికి సాయంత్రం 4:30 కు వచ్చారు. అయితే ఆస్పత్రిలో ఆశ కార్యకర్త తప్ప వేరే వైద్య సిబ్బంది లేకపోవడం విశేషం. కనీసము రిఫరల్ చేయడని కూడా వైద్య సిబ్బంది లేకపోవడంతో గర్భిణీ బంధువులు సిబ్బంది పనితీరు పై మండిపడ్డారు. ఏ రాత్రైనా ప్రసవానికి ప్రభుత్వ ఆసుపత్రికే రావాలని సూచించిన వైద్య సిబ్బంది పట్టపగలే వస్తే చుక్కలు చూపిస్తున్నారని, ఒకపక్క నొప్పులు మరోపక్క రక్తస్రావం జరుగుతుందని ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యాధికారిణులు, స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు అందుబాటులో లేకపోగా ఫోన్ లో టెక్కలి కి రిఫర్ చేయమని సలహాలు ఇవ్వడం విశేషం. నొప్పులు రక్తస్రావంతో 45 నిమిషాలు ఆస్పత్రిలో ఉన్న గర్భిణీకి ఆశ కార్యకర్త 108 వాహనంలో టెక్కలి జిల్లా ఆస్పత్రికి తీసుకువెళ్లారు. పీహెచ్సీ నుండి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేసినప్పుడు కనీసం ఐవి కేన్నుల పెట్టి సెలైన్ పెట్టాల్సినప్పటికీ అవి ఏవి చేయకుండానే 108 వాహనం ఎక్కించి తీసుకెళ్లారు. నౌపడ ఆసుపత్రిలో డాక్టర్లు ఉన్నప్పటికీ ఓపీలు చూడడం లేదని ఫ్యామిలీ ప్లానింగ్ లు కూడా జరగడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటువంటి సంఘటనలు జరిగితే ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం ఎలా ఉంటుంది. ఉన్నతాధికారులు ఇటువంటి సంఘటనలపై తీవ్రంగా స్పందించాల్సి ఉంది. ఈ సంఘటనపై వివరణకు డి అండ్ హెచ్ ఓ కు పలుమార్లు ఫోనులో సంప్రదించినప్పటికీ ఆమె స్పందించలేదు.

## అనుమానాస్పద రీతిలో ఎల్ఐసి ఏజెంట్ మృతి

**పలాస/మందస, మే 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం మందస గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కాశి వెంకటేశ్వరరావు అనుమానాస్పద రీతిలో బుధవారం మధ్యాహ్నం మృతి. చెందాడు. తన ఇంటిలో ఫ్యాన్ కి పూరి ఏసుకొని ఎల్ఐసి ఏజెంట్ ముద్దు పేరు పంతులు చనిపోయాడని గ్రామంలో పుకారు షికారు చేస్తుంది అయితే దీని కారణాలు పూర్తిగా అన్ని కోణంలోమందస పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ దిశలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు మృతునికి ఒక భార్య కుమార్తె ఉన్నారు.

## ఆదుకున్న అధ్యాపకుడు..



**పలాస/మందస, మే 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం రెండు కిడ్నీలు పాడై పలాస కిడ్నీ ఆసుపత్రిలో అత్యవసర వైద్యసేవ లు పొందుతున్న ఓ బాధితురాలకు మందస మండలం బాలిగాం గ్రామానికి చెందిన అధ్యాపకుడు. గున్న వెంకట్రావు అనే అధ్యాపకుడు రక్తదానం చేసి ఆదుకున్నారు.పలాస లో అనేక మంది రక్తదాతలకు సంప్రదించగా బ్లడ్ బ్యాంకులో రూ.1500 రూపాయలకు కొనుగోలు చేయమని సూచించారు అయితే వారి పరిస్థితి తెలుసుకున్న అధ్యాపకుడు నేరుగా ఆసుపత్రికి వెళ్లి సరిపడ పాజిటివ్ రక్తం అందించారు ఆదుకున్న అధ్యాపకుడు. ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్న బ్లడ్ బ్యాంకులు.

### చౌడువాడ శాఖ గ్రంధాలయంలో
## వేసవిజ్ఞాన శిక్షణ తరగతులు



**కే కోటపాడు, మే 29, మేజర్‌న్యూస్:** చౌడువాడ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరంలో 12 మంది విద్యార్థులు పాల్గొని బుక్ రీడింగ్ మరియు నీతి కథలు చదివించడం జరిగిందని లైబ్రేరియన్ ఎం.పద్మావతి తెలిపారు. జిల్లా గ్రంథాలయసంస్థ సెక్రటరీ వేంకటరావు అకస్మాత్తుగా తనిఖీచేశారు. గ్రంథాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

### పుస్తక గోధుమలను తనిఖీ
## చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

**పెదబయలు, మే 29, మేజర్‌న్యూస్:** పెదబయలు మండల కేంద్రంలో విద్యాశాఖ పుస్తక గోధుమలను తనిఖీ చేసిన జిల్లా విద్యశాఖ ఆదికారి పి బ్రహ్మాజీ రావు, మంగళవారంఆకస్మికంగా పర్యటన చేయడం జరిగింది. అందులో భాగంగా జగనాన్న విద్య కానుక స్టాక్ పాయింట్, పాఠ్య పుస్తకములు గోడౌన్ క్షుణ్ణంగా తనిఖీ చేసి సూచనలు విద్యాశాఖ అధికారికి చేశారు ,జిల్లాలో జూన్ 12 నాటికి అన్నీ పాఠశాల లో నాడు నేడు పనులు పూర్తి చేయాలన్నారు జిల్లాలో నున్న 21 కోట్లు నిధులు పూర్తిగా ఖర్చు చేయాలన్నారు జూన్ 12 నాటికి జగనాన్న విద్య కానుక ప్రతీ విద్యార్థి కి అందించాలనే లక్ష్యం తో జిల్లాలోని అన్నీ మండలలో తగిన ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికీ పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు ప్రతీ పండలమునకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెదబయలు మండలంలో 194 పాఠశాలకుగాను మొత్తం విద్యార్థులు 10916 మంది చదువుతున్నారు. మొదటి, రెండవ విడతలు పాఠ్య పుస్తకాలు మొత్తం 34104 అందుబాటులో వచ్చిందన్నారు. ఇంకా మిగతా తరతులకు పాఠ్య పుస్తకాలు రావలసివుందన్నారు. స్టాక్ పాయింట్ తనిఖీ చేసిన అనంతరం %వీజూ, జగ్రాం వీ=జ% సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి నాడు నేడు పనులు వేగవంతం గా పూర్తి చేయాలన్నారు 2024-25 విద్య సం,, నకు మండల యాక్షన్ ప్లాన్ తయారు చేసి అమలు పర్చాలన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యశాఖ ఆదికారి కొమ్ము కృష్ణమూర్తి, %వీ=జ% సిబ్బంది పాల్గొన్నారు,